జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | శనివారం 4 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :171 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, విశేషం: సంకటహర చతుర్థి, సూర్యోదయం: 5:30 సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 9:08 చంద్రాస్తమయం: 8:04 తిథి: బహుళ తదియ ఉ. 8:53 వరకు, తదుపరి చవితి నక్షత్రం: శ్రవణం ఉ. 10:16 వరకు, తదుపరి ధనిష్ఠ యోగం: విష్కంభం సా. 4:12 వరకు, తదుపరి ప్రీతి, కరణం: భద్ర ఉ. 8:53 వరకు, తదుపరి బవ రా. 9:14 వరకు, తదుపరి బాలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# సోషల్ మీడియాలో పోస్టులు, రెచ్చగొట్టే ప్రసంగాలు

- గవర్నర్‌తో పవన్ కల్యాణ్ భేటీ
- గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పవన్ కల్యాణ్ భేటీ
- రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లిన పవన్
- ఈగల్ ఐజీ రవికృష్ణ అందించిన రిపోర్ట్‌ను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లిన పవన్



**అమరావతి**

లోక్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులతో పాటు ఈగల్ ఐజీ రవికృష్ణ అందించిన రిపోర్ట్‌ను అబ్దుల్ నజీర్ దృష్టికి పవన్ తీసుకెళ్లారు. సోషల్ మీడియాలో పోస్టులు, రెచ్చగొట్టే ప్రసంగాలు, కులమత విద్వేష వ్యాఖ్యలను గవర్నర్‌కు ఆయన వివరించినట్లు సమాచారం. మరోవైపు సానుకూల వాతావరణంలో - మిగతా 3లో




# మోదీ 3 దేశాల టూర్ ఖరారు

- 40ఏళ్లలో తొలిసారి న్యూజిలాండ్‌లో పర్యటన
- జులై 6 నుంచి 11 వరకు ప్రధాని మోదీ విదేశీ పర్యటన
- ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించనున్న పీఎం
- దాదాపు 40 సంవత్సరాల తర్వాత ఒక భారత ప్రధాన మంత్రి న్యూజిలాండ్‌లలో పర్యటించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం

## కుప్పం నుంచే వన్ ఫ్యామిలీ
# వన్ ఆంత్రప్రెన్యూర్

- కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన
- పొగురుపల్లెలో 44.5 ఎకరాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కు ప్రారంభం
- కుప్పంలో రూ.9,322 కోట్ల పెట్టుబడులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో కూటమి ప్రభుత్వాన్ని నడుపుతున్నాం
- దేశంలోనే మొట్టమొదటి బ్యాటరీ అనోడ్ మెటీరియల్ తయారీ కేంద్రాన్ని ప్రముఖ ఆథా గ్రూప్ కుప్పంలో ఏర్పాటు చేయబోతోంది



**కుప్పం**

వన్ ఫ్యామిలీ-వన్ ఆంత్రప్రెన్యూర్ విధానం కుప్పం నుంచే కార్యరూపం దాల్చాలన్నదే తన ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే, పని లేదు అనడానికి వీలులేని రీతిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తీసుకొస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో కూటమి ప్రభుత్వాన్ని నడుపుతున్నామని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. అంతకుముందు చంద్రబాబు గుడిపల్లె మండలం పొగురుపల్లెలో 44.58 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ ఎంఎస్‌ఎంఈ పార్కును ప్రారంభించారు. ఈ నెల నుంచే పారిశ్రామికవేత్తలకు - మిగతా 3లో



## వారసత్వ సంపద మీ సొత్తు కాదు

- పాకిస్థాన్‌పై భారత్ ఘాటు వ్యాఖ్యలు
- తక్షశిలలో పాకిస్థాన్ చేపట్టిన పునర్నిర్మాణ పనులపై తీవ్ర వివాదం
- నిబంధనలకు విరుద్ధంగా పనులు ఆపకపోతే ప్రమాద జాబితాలో చేర్చుతామని యునెస్కో హెచ్చరిక
- వారసత్వ సంపద ప్రపంచానిదని, ఏ ఒక్క దేశానిది కాదని స్పష్టం చేసిన భారత్
- తక్షశిలను ప్రపంచ వారసత్వ జాబితా నుంచి తొలగిస్తామని కూడా హెచ్చరించిన యునెస్కో



## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం

- పాకిస్థాన్‌లో లోయలో పడిపోయిన ప్రయాణికుల బస్సు
- ప్రమాదంలో కనీసం 40 మంది మృతి, 8 మందికి గాయాలు
- బ్రేకులు ఫెయిల్ కావడం, అధిక ప్రయాణికులే కారణం!



## ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచ దేశాలు సహకరించాలి

- ఉగ్రవాదానికి మద్దతు ఆపితేనే సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ: భారత్
- సింధు జలాల ఒప్పందంపై భారత్ కీలక వ్యాఖ్యలు
- ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతు పూర్తిగా, శాశ్వతంగా వీడే వరకు ఒప్పందం ఉండదని స్పష్టం
- ఆఫ్ఘనిస్థాన్‌పై పాక్ వైమానిక దాడుల్ని కూడా ఖండించిన ప్రభుత్వం

# అన్నీ మంచి రోజులే



- స్టీల్‌ప్లాంట్‌తో సీమ చరిత్రలో నవశకం: సీఎం చంద్రబాబు
- సున్నపురాళ్లపల్లె సమీపంలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌ప్లాంట్ పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- రాయలసీమ బిడ్డగా అభివృద్ధి చేసి చూపెడతామని వ్యాఖ్య
- 'రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతమొందించాం
- నేరాలు చేసే రాజకీయ నాయకులు ఉన్నారు, అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి**

రాయలసీమ అంటే కరవు నేల కాదని, జలకళ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమ అంటే పచ్చదనం, పరిశ్రమలని చెప్పారు. స్టీల్‌ప్లాంట్‌తో సీమ చరిత్రలో నవశకం మొదలైందన్నారు. ఈ ప్రాంత బిడ్డగా అభివృద్ధి చేసి చూపెడతామని - మిగతా 3లో




## తీరందాటిన నైరుతి రుతుపవనాలు

- దక్షిణాది రాష్ట్రాల్లో భారీగా వర్షాలు, వరదలు
- మత్స్యకారులకు ఐఎండీ హైఅలర్ట్?!
- నైరుతి రుతుపవనాలతో దేశవ్యాప్తంగా వర్షాలు
- పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు రావచ్చని ఐఎండీ హెచ్చరిక

# మావిగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

## అమరావతి పేరుతో ప్రజలపై తీవ్ర భారం
## వైసీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



**తాడేపల్లి**

వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన 'మావిగన్' (మచిలీపట్నం--విజయవాడ--గుంటూరు) కారిడార్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సరైన నమూనా అని వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మావిగన్ ప్రతిపాదనను ప్రజలు స్వాగతిస్తుండటంతోనే టీడీపీ కూటమి ఆందోళన - మిగతా 3లో

# అన్నీ మంచి రోజులే

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. విధ్వంస పాలనతో నష్టపోయిన రాష్ట్రానికి మళ్లీ ప్రాణం పోస్తున్నామని వివరించారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు చంద్రబాబు రూ.16,350 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న ప్రతిష్ఠాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ ఉక్కు కర్మాగార పనులను ప్రారంభించారు. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలతో రాయలసీమ బిజీగా మారిందని చంద్రబాబు తెలిపారు. రాయలసీమ స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభించుకున్నామని వివరించారు. రాళ్ల సీమ కాదు, రతనాల సీమ అని చేసి చూపిస్తున్నామని రాబోయే రోజుల్లో రాయలసీమకు అన్నీ మంచి రోజులే అని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాయలసీమకు స్వర్ణయుగం ప్రారంభమైంది. రాయలసీమ అంటే హార్టికల్చర్ హబ్‌గా మారిపోయింది. గతంలో మోసపూరిత శంకుస్థాపనలు చూశాం. 2019 డిసెంబర్‌లో ఒకసారి, 2023లో రెండోసారి భూమిపూజ చేశారు. తట్ట మట్టి అయినా తీశారా? చిన్న భవనమైనా కట్టారా?రాయలసీమలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ముందే మాట ఇచ్చాం. అడ్డంకులన్నీ తొలగించుకొని వచ్చాం. 1100 ఎకరాలు భూమి ఇచ్చాం. రూ.16,350 కోట్లతో ఫేజ్-1, 2 ఉక్కు కర్మాగారానికి నాంది పలికాం. మొదటి దశ రూ.4,500 కోట్లు, రెండో దశ రూ.11,850 కోట్లు. సోలార్ ఎనర్జీకి రూ.20,350 కోట్లు ఖర్చు పెట్టబోతున్నారు. రెండు స్టేజీల్లో రెండు మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతుంది.ఇంకా పెద్దఎత్తున పెట్టుబడులకు సజ్జన్ జిందాల్ సిద్ధంగా ఉన్నారు." 'జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ ప్లాంట్‌తో ఏపీ ఉక్కు రాష్ట్రంగా తయారవుతుంది. విశాఖ మాత్రమే కాదు, రాయలసీమ కూడా ఉక్కుకు కేంద్రమవుతోంది. ఉక్కు రాయలసీమగా మారబోతోంది. నాలుగు దశాబ్దాల క్రితం మొదలైన విశాఖ ఉక్కు రాష్ట్రానికి తలమానికంగా ఉంది. సంక్షోభ సమయంలో ప్రధానితో మాట్లాడి రూ.11.440 కోట్లు ఆర్థికసాయం తెచ్చాం. లాభాల బాటలో విశాఖ ఉక్కు ముందుకెళ్లే పరిస్థితి తీసుకొచ్చామని' చంద్రబాబు పేర్కొన్నారు. "దేశంలోనే తొలిసారిగా గ్రీన్ ఎనర్జీతో గ్రీన్ స్టీల్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఇది. జేఎస్‌డబ్ల్యూ సంస్థకు కావాల్సిన భూమి ఇచ్చాం. రాయలసీమ చరిత్ర మార్చేలా ఈ ప్లాంట్ ఉంటుంది. గతంలో స్టీల్‌ప్లాంట్ అని భ్రమ కల్పించారు, ఎయిర్‌పోర్టు అన్నారు. ఓబులాపురం గనుల పేరు చెప్పి దోపిడీ చేసి ఐరన్ ఓర్‌ను విదేశాలకు పంపారు. దేశంలో ఉండే ఖనిజ సంపద విదేశాలకు ఎవరు తరలించారో అందరికీ తెలుసు. రాయలసీమ ఖనిజ సంపదతో రాయలసీమలోనే సంపద సృష్టిస్తానని హామీ ఇస్తున్నా. రాయలసీమలోనే స్టీల్ తయారుచేస్తాం."




రాష్ట్రంలో 11 లక్షల 50 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. పెట్టుబడుల వల్ల 9 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. వలసలు పోయే పనే లేదని, రాయలసీమలోనే ఉద్యోగాలొస్తాయని వివరించారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో కడపకు ఏం చేసిందో చెప్పగలరా అని ప్రశ్నించారు. రాబోయే 24 నెలల్లో పనులు పూర్తిచేసే బాధ్యత తమదన్నారు. 2028 జులై 3న మళ్లీ వస్తానని, ప్లాంట్ ప్రారంభిస్తానని చంద్రబాబు స్పష్టంచేశారు. "ఆగస్టు 15 లోగా లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు మదనపల్లెలో శంకుస్థాపన చేస్తాం. రూ.40,000ల కోట్లు ప్రభుత్వం భరిస్తే, రూ.60,000ల కోట్ల ప్రైవేటు పెట్టుబడులు వస్తాయి. హార్టికల్చర్‌లో రాయలసీమను ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం. రాయలసీమను పర్యాటక కేంద్రంగా తయారుచేస్తాం.' 'రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతమొందించాం. నేరాలు చేసే రాజకీయ నాయకులు ఉన్నారు, అప్రమత్తంగా ఉండాలి. బాబాయిని చంపేసి ఆ నేరం నాపై మోపాలని కుట్ర పన్నారు. విధ్వంసమే అజెండాగా ముందుకెళ్లి రాష్ట్రాన్ని నాశనం చేశారు. మొన్న మావిగన్, నిన్న విజయవాడ, రేపు ఏమంటారో చూద్దాం? మతిస్థిమితం లేని వ్యక్తులతో రాజకీయం చేయడం నా చరిత్రలో చూడలేదు. మాటపై నిలబడ్డాం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముందుకెళ్తున్నాం. ఎవరెన్ని కుట్రలు పన్నినా మన రాజధాని అమరావతే. రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకొనే పరిస్థితి తీసుకొస్తామని' చంద్రబాబు వివరించారు.

### శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే పెట్టుబడులు

ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని మరోసారి చెబుతున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయిపై ఉక్కుపాదం మోపి పూర్తిగా అరికట్టామన్నారు. గంజాయి సేవించిన వారిని వదిలిపెట్టట్లేదని చెప్పారు. గంజాయి బ్యాచ్‌ను వెనకేసుకొచ్చేవారిని ఏమనాలని ప్రశ్నించారు. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే పెట్టుబడులు వస్తాయని చంద్రబాబు తెలిపారు. ఒకప్పుడు రాయలసీమ నుంచి వలసలు వెళ్లేవారని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాయలసీమలో అభివృద్ధి పరిగెడుతోందన్నారు. చంద్రబాబు విజన్, లోకేశ్ ఆలోచనలు, పవన్ నేతృత్వంలో అభివృద్ధి సాధ్యమని చెప్పారు. అతిపెద్ద పారిశ్రామిక హబ్‌గా రాయలసీమ మారబోతోందని వివరించారు. అభివృద్ధి నినాదాలు కాదని, నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని శ్రీనివాసవర్మ వెల్లడించారు.

గత పాలకులు రాయలసీమ అభివృద్ధిని పట్టించుకోలేదని శ్రీనివాసవర్మ ఆరోపించారు. వైఎస్ కుటుంబానికి రాయలసీమ అభివృద్ధి అంటే ఇష్టం ఉండదన్నారు. దిగ్గజ సంస్థ జేఎస్‌డబ్ల్యూ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ నెలకొల్పడం అదృష్టమని తెలిపారు. రాయలసీమలో దిగ్గజ సంస్థలు పెట్టుబడులకు ముందుకొస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఎస్?డబ్ల్యూ సీఎండీ సజ్జన్ సిందాల్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో పోస్టులు, రెచ్చగొట్టే ప్రసంగాలు

-మొదటిపేజీ తరువాయి

ఈ భేటీ జరిగిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అబ్దుల్ నజీర్‌తో సంభాషించడం, వివిధ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గవర్నర్ అందించిన విలువైన మార్గదర్శకత్వంతో పాటు ఆయన ఆప్యాయమైన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. రెండు రోజుల క్రితమే సోషల్ మీడియా దుర్వినియోగంపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమాలు మన రోజువారి జీవితంలో భాగమయ్యాయని అన్నారు. మన అభిప్రాయాలు చెప్పడానికి, ప్రజా సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి, ఒకరితో ఒకరు అనుసంధానం అవ్వడానికి, ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి, శక్తివంతమైన వేదికలా మారిందని చెప్పారు. ఈ పేరుతో కొందరు వాక్ స్వాతంత్రాన్ని దుర్వినియోగం చేయటాన్ని ఆయన తప్పుబట్టారు. వాక్ స్వాతంత్రం అపరిమితమైన హక్కు కాదని, పరిమితులు ఉన్నాయని పవన్ పేర్కొన్నారు. ఎదుటివారి హక్కులకు భంగం కలిగించినప్పుడు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ అంటే ఫ్రీడమ్ టు అబ్యూస్ కాదని స్పష్టంచేశారు. కొన్నేళ్లుగా సోషల్ మీడియా దుర్వినియోగం, ఆందోళన కలిగించే స్థాయికి చేరుకుందని తెలిపారు. చాలా మంది ఫేక్ అకౌంట్స్ వెనక దాక్కొని వ్యక్తిగత దూషణలు, పరువు తీసే ప్రయత్నాలు, ఫేక్ ప్రొపగాండా, మార్ఫింగ్ ఫోటోలు, ఆర్గనైజ్డ్ హరాస్మెంట్?కు పాల్పడుతున్నారని మండిపడ్డారు. చివరికి దేవుళ్లని, దేవతలపైనా ఉద్దేశపూర్వకంగా అవమానకర వ్యాఖ్యలు



చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ వెల్లడించారు. ఈ మేరకు తన కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక వ్యవస్థని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్క్రీన్?షాట్స్, లింక్స్, వీడియోలతో ఫిర్యాదు చేయాలని వాటి ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి నేరాలకి పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రత్యేక టాస్క్?ఫోర్స్?ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలోనే ఇవాళ గవర్నర్?తో పవన్ కల్యాణ్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు మంగళగిరి క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?ను ఈగల్ విభాగం చీఫ్, సైబర్ క్రైమ్ ఐజీ ఆకే రవికృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈగల్ విభాగానికి సంబంధించిన వార్షిక నివేదికను ఆకే రవికృష్ణ, పవన్?కు అందజేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నివారణకు ఈగల్ విభాగం తీసుకుంటున్న చర్యలు, సాధించిన ఫలితాలను ఈ నివేదికలో పేర్కొన్నారు. సోషల్ మీడియా వేధింపులు, ట్రోలింగ్ అంశాలతోపాటు మహిళలను టార్గెట్ చేస్తూ అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై సైబర్ క్రైమ్ విభాగం ద్వారా తీసుకుంటున్న కఠిన చర్యలను ఉప ముఖ్యమంత్రికి ఆయన వివరించారు.

# వై నాట్ 174... టీడీపీ నినాదమా

**శ్రీకాకుళం :** తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన చింతకాయల విజయ్ తాజాగా ఘాటైన వ్యాఖ్యలు చేశారు. నర్సీపట్నంలో తనకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ ని దమ్మున్న నాయకుడిగా కొనియాడారు. లోకేష్ తనది కాని నియోజకవర్గంలో టీడీపీకి అంతగా విజయావకాశాలు లేని సీట్లో గెలిచి చూపించారు అని విజయ్ గుర్తు చేశారు. మంగళగిరిలో ఒకసారి ఓటమి పాలు అయినా పట్టు వీడకుండా లోకేష్ మళ్లీ అదే స్థానం నుంచి గెలిచారు అంటే అదే లోకేష్ సత్తా అని అన్నారు. కానీ విపక్ష నేత జగన్ మాత్రం పులివెందుల దాటి బయటకు వచ్చి ఎక్కడైనా పోటీ చేసే సత్తా ఉందా అని విజయ్ ప్రశ్నించారు. జగన్ పులివెందులకు మాత్రమే పరిమితం అని విజయ్ ఎద్దేవా చేసారు. తెలుగుదేశం పార్టీకి సమర్థుడు అయిన నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. ఆయన చేతుల్లోనే టీడీపీకి మంచి భవిష్యత్తు ఉందని విజయ్ అన్నారు. లోకేష్ నాయకత్వాన్ని ప్రతీ కార్యకర్త పూర్తి స్థాయిలో బలపరుస్తున్నారని కూడా విజయ్ చెప్పారు. లోకేష్ తన కుటుంబంగానే పార్టీలోని అందరినీ చూసుకుంటారు అని ఆయన తమ కుటుంబం మీద చూపించే అభిమానం ఆప్యాయతలు ఎంతో గొప్పవని అని విజయ్ చెప్పారు. ఇందుకు గానూ తాను లోకేష్ కి రుణపడి ఉంటాను అని విజయ్ చెప్పారు.టీడీపీ అధినేత చంద్రబాబు గురించి విజయ్ చెబుతూ ఆయనను నమ్ముకుంటే చాలు అందరికీ న్యాయం తప్పకుండా జరుగుతుందని అన్నారు. తాను మూడు సార్లు అనకాపల్లి ఎంపీ సీటు కోసం ప్రయత్నం చేశాను అని విజయ్ చెప్పారు. అయితే ఆ మూడు సార్లు నిరాశ ఎదురైంది అని అన్నారు. అయితే అదే సమయంలో చంద్రబాబు తనను పిలిచి నన్ను నమ్ము విజయ్ నీకు మంచి స్థానం ఇస్తాను అని చెప్పేవారు అని విజయ్ గుర్తు చేసుకున్నారు. ఇపుడు బాబు ఏకంగా తనకు రాజ్యసభ సీటు ఇచ్చి తన మాటను నిలబెట్టుకున్నారు అని బాబుకు సదా కృతజ్ఞతలు అని విజయ్ చెప్పారు. తమ కుటుంబానికి మొదటి నుంచి చంద్రబాబు ఆదరణ మద్దతు ఉందని విజయ్ చెప్పారు. తాను తెలుగుదేశం పార్టీకి జెండా కూలీగా పనిచేస్తాను అని విజయ్ చెప్పారు. పార్టీ ఆదేశాలు తుచ తప్పకుండా పాటిస్తాను అని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ అన్యాయం జరిగినా తాను ముందు ఉంటాను అని విజయ్ హామీ ఇచ్చారు. తాను పార్టీ కోసం ఎంతైనా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. నర్సీపట్నంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీగా తన వంతుగా కష్టపడి పనిచేస్తాను అని విజయ్ చెప్పారు. నర్శీపట్నంలో సృష్టి క్షేత్రం పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీని ఆహ్వానిస్తామని విజయ్ తెలిపారు. సృష్టి క్షేత్రంలో ప్రపంచంలోనే ఎత్తైన పార్వతీపరమేశ్వరుల విగ్రహాలను నెలకొల్పుతామని విజయ్ చెప్పారు. నర్శీపట్నంలో అభివృద్ధి పనులకు ఎవరు ఆటంకం కలిగించినా సహించేది లేదని విజయ్ స్పష్టం చేశారు. మొత్తానికి చూస్తే అయ్యన్నపాత్రుడు వారసుడిగా విజయ్ సింహ గర్జన చేశారు. రానున్న రోజుల్లో అయ్యన్న ప్లేస్ లో పూర్తి స్థాయి రాజకీయానికి విజయ్ సిద్ధపడుతున్నారు అనడానికి తాజా సభ ఒక నిదర్శనంగా చెబుతున్నారు.

## కుప్పం నుంచే వన్ ఫ్యామిలీ వన్ ఆంత్రప్రెన్యూర్

-మొదటిపేజీ తరువాయి

ప్లాట్లు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే కుప్పంలో సుమారు రూ.9,322 కోట్ల భారీ పెట్టుబడులకు సంబంధించిన పరిశ్రమల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 39,500 మందికి ఉపాధి లభించనుంది. అదేవిధంగా ప్రముఖ హస్యూంగ్ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.899 కోట్ల పెట్టుబడితో అంతర్జాతీయ బ్రాండ్ అడిడాస్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. దీని ద్వారా ఏకంగా 20,000ల మందికి ఉపాధి లభించనుంది.
దేశంలోనే మొట్టమొదటి బ్యాటరీ అనోడ్ మెటీరియల్ తయారీ కేంద్రాన్ని ప్రముఖ ఆథా గ్రూప్ కుప్పంలో ఏర్పాటు చేయబోతోంది. దీనికి సీఎం భూమిపూజ చేశారు. పయనీర్ క్లీన్ ఆంప్స్ ద్వారా ఏర్పాటు చేయనున్న ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ యూనిట్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఇప్పటికే నిర్మాణం పూర్తైన 'ఏబీఐఎస్ ప్రోటీన్స్ చికెన్ ప్రాసెసింగ్ యూనిట్'ను చంద్రబాబు ప్రారంభించారు. దీని ద్వారా 1400 మందికి ఉపాధి లభించనుంది. ఎంతో మందికి పౌల్ట్రీ ఫామ్‌లు పెట్టుకునే అవకాశం వస్తుందని సీఎం తెలిపారు. "చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ పార్కు ఎంతగానో దోహదపడుతుంది. ప్రపంచంలోని అత్యుత్తమ పరిశ్రమలను రాష్ట్రానికి, కుప్పానికి తీసుకొస్తాం. ప్రతి కుటుంబానికి ఉపాధి, ప్రతి యువకుడికి ఉద్యోగం లభించేలా చూస్తాం. పారిశ్రామికవేత్తలు పెట్టే పెట్టుబడులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. కుప్పం ప్రజల దీవెనలే తనకు శ్రీరామ రక్ష. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దాలన్నదే నా ఆకాంక్ష. త్వరలోనే స్వర్ణ కుప్పం కల సాకారం కాబోతోంది. కుప్పం నుంచి ప్రజలు విమానాల్లో తిరిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. తలసరి ఆదాయం ఎక్కువగా ఉండే నియోజకవర్గంగా కుప్పంను తీర్చిదిద్దుతాం."
'కొత్త పరిశ్రమల రాకతో ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, వ్యవసాయ ముఖచిత్రం పూర్తిగా మారబోతోంది. రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రచిస్తున్నాం. రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఈ ప్రాంతానికే రూ.4.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చబోతున్నాం. లింగాల మండలంలో హార్టికల్చర్ ద్వారా తలసరి ఆదాయం రూ.7.30 లక్షలకు చేరుకుంది. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీని మాత్రమే వినియోగించే పరిస్థితులు వస్తాయి. చెత్త నుంచి బయో ఫ్యూయల్ తయారు చేసే విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని' చంద్రబాబు చెప్పారు.

## మావిగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

చెందుతోందని విమర్శించారు. అమరావతి, మావిగన్ మధ్య తేడాను వైయస్ జగన్ ఇప్పటికే పలుమార్లు వివరించారని సజ్జల అన్నారు. ప్రభుత్వ భూములతో, ఇప్పటికే అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, పోర్టు, విమానాశ్రయం, జాతీయ రహదారుల అనుసంధానంతో తక్కువ వ్యయంతో అభివద్ధి సాధ్యమయ్యే నమూనానే మావిగన్ అని చెప్పారు. అమరావతి నిర్మాణం పేరుతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేయడం రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం మోపుతుందని, అదే నిధులతో పోర్టులు, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, మెడికల్ కాలేజీలు, పోలవరం, వెలిగొండ నిర్వాసితుల సమస్యలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కీలక అవసరాలను పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. రాజధాని విషయంలో స్థిరత్వం లేదని వైయస్‌ఆర్‌సీపీపై విమర్శలు చేసే టీడీపీ నేతలే గతంలో అమరావతి, వికేంద్రీకరణపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారని సజ్జల గుర్తుచేశారు. అమరావతి అంశంపై గతంలో కూటమి నాయకులు చేసిన వ్యాఖ్యల వీడియోలను కూడా మీడియా సమావేశంలో ప్రదర్శించారు. కడప స్టీల్ ప్లాంట్ వంటి గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ప్రాజెక్టులను ఇప్పుడు మళ్లీ తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం క్రెడిట్ చోరీ రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.

## జడ శ్రావణ్‌తో జాగ్రత్త పడుతున్న జగన్!

**విజయవాడ :** ఏపీ రాజకీయాల్లో కుల ప్రభావం అధికంగా ఉంటుంది. కులాల వారీగా ఓట్లు చీలిపోతాయి కూడా. అలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రెడ్డి సామాజిక వర్గం అండ ఉంటుంది. మరోవైపు దళిత క్రైస్తవ ఓటర్లు కూడా అటువైపే మొగ్గు చూపుతారు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం చవిచూసింది. కానీ దళిత క్రైస్తవులు మాత్రం ఆ పార్టీని ఆదరించారు. అయితే ఆ ఓటు బ్యాంకు పై తాజాగా గురి పెట్టారు జడ శ్రవణ్ కుమార్. గోదావరి జిల్లాలో దళిత క్రైస్తవ సభ పెట్టి.. మీరంతా జడ శ్రావణ్ తాలూకా అని చెప్పే రోజు వస్తుందని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ మాదిరిగా ఈ రాష్ట్రానికి డిప్యూటీ సీఎం అవుతానని కూడా తేల్చి చెప్పారు. పనిలో పనిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై కూడా సున్నిత విమర్శలు చేశారు. దీంతో ఆ పార్టీలో అంతర్మథనం ప్రారంభం అయ్యింది.కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకు జడ శ్రావణ్ కుమార్ సేవలను వాడుకోవాలని చూసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. సాక్షి మీడియాలో ఆయన ప్రెస్మీట్లకు ఎనలేని ప్రాధాన్యం దక్కుతూ వస్తోంది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు తో పాటు ప్రభుత్వాన్ని ఇరుక్కున పెట్టేలా జడ శ్రావణ్ కుమార్ వ్యాఖ్యలు నడిచేవి. ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ శ్రావణ్ కుమార్ ను ఒక అస్త్రంగా మార్చుకోవాలని చూసింది. కానీ ఇప్పుడు అదే జడ శ్రవణ్ నేరుగా జగన్మోహన్ రెడ్డికి అత్యంత కీలకమైన దళిత క్రైస్తవ ఓటు బ్యాంకుకే ఎసరు పెట్టేలా ఉన్నారు. ఏలూరులో దళిత క్రైస్తవ సమర శంఖారావం బహిరంగ సభ నిర్వహించారు. అయితే ఇది కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సభ. కానీ వైసీపీని ఉలిక్కిపడేలా చేసేసారు శ్రావణ్ కుమార్.ఆకివీడు ఘటన నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు క్రైస్తవ మతాన్ని కించపరిచారని ప్రధాన అజెండాతో ఈ సభ నడిచింది. రఘురామకృష్ణం రాజును తీవ్రస్థాయిలో టార్గెట్ చేసిన జడ శ్రావణ్ కుమార్ ఈ సభ ద్వారా దళిత క్రైస్తవులను ఒక తాటిపైకి తెచ్చే ప్రయత్నం చేశారు. తనను తాను అభినవ అంబేద్కర్ గా చూపించే ప్రయత్నం చేశారు. కేవలం వేదికలపై ఉపన్యాసాలకే పరిమితం కాకుండా.. ఇకపై రాష్ట్రంలోని దళిత క్రైస్తవులంతా పాము జడ శ్రావణ్ తాలూకా అని గర్వంగా చెప్పుకోవాలి అంటూ ఇచ్చిన పిలుపు వైసిపిలో సంచలనంగా మారుతుంది. ఆ పార్టీ నేతలు ఇప్పుడు శ్రావణ్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీ ఓటు బ్యాంకు పైనే గురి పెడతారా అని ప్రశ్నిస్తున్నారు. తాము మీడియా మైలేజ్ ఇస్తూ.. పరోక్షంగా పాలు పోసి పెంచిన జడ శ్రావణ్.. ఇప్పుడు సొంత సామాజిక వర్గాలను చీల్చే ప్రయత్నం చేస్తుండడం పై వైసీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు.జడ శ్రావణ్ కుమార్ నేరుగా ఈసారి తాను ఉప ముఖ్యమంత్రిని అవుతానని చెబుతున్నారు. అయితే అది ఎలా సాధ్యమో తెలియడం లేదు. కానీ అనవసరంగా జడ శ్రవణ్ కుమార్ ను హైలెట్ చేశామని వైసిపి నేతలు బాధపడుతున్నారు. ఇప్పుడు ఈ అంశంతో కూటమికి ప్రయోజనం చేకూర్చేలా ఉంది పరిస్థితి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకులో చీలిక వస్తే ఆ పార్టీకి దారుణ పరాజయం తప్పదు.. జడ శ్రావణ్ నిజంగా దళిత క్రైస్తవ ఓట్లను టార్గెట్ చేసుకుంటే ప్రతి నియోజకవర్గంలో వేలాది ఓట్లకు గండి పడవచ్చు వైసీపీకి. కూటమిని దెబ్బతీయడానికి వాడిన అస్త్రం ఇప్పుడు రివర్స్ తిరిగి జగన్ సొంత సామ్రాజ్యాన్ని దెబ్బతీసేలా ఉంది.

## పెద్దిరెడ్డి, చెవిరెడ్డిలతో నెగ్గేదెలా

**తిరుపతి :** వైసీపీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఆ పార్టీ బలం పుంజుకుంటున్నట్లు చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ముఖ్యంగా సీనియర్ల మధ్య పెద్ద వైరం నడుస్తున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం ఉంది. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఇద్దరు నేతల మధ్య ఇప్పుడు విభేదాలు పతాక స్థాయికి చేరినట్లు టాక్ నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డి ఆ ఇద్దరు నేతల విషయంలో ఎటు తేల్చుకోలేకపోతున్నట్లు తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు అంటేనే ముందుగా గుర్తొచ్చేది పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. మొన్నటి ఎన్నికల్లో ఆ జిల్లా నుంచి పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు గెలిచారు. అదే సమయంలో రోజాతో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి వారు ఓడిపోయారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి మాట నడిచేది చిత్తూరు జిల్లాలో. రాయలసీమలో సైతం ఆయన హవా ఉండేది. అటువంటిది ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత.. పెద్దిరెడ్డి కి వ్యతిరేకంగా చెవిరెడ్డి పావులు కదుపుతున్నట్లు ప్రచారంలో ఉంది.వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పెద్దిరెడ్డి హవా అంతా ఇంతా కాదు. ఏకంగా కుప్పంలో చంద్రబాబును, హిందూపురంలో బాలకృష్ణను ఓడించేందుకు ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. అదే సమయంలో సొంత పార్టీ వారు సైతం ఆయన కనుసన్నల్లో ఉండాల్సిందే. లేకుంటే ఇబ్బందికర పరిస్థితులు తప్పేవి కావు. అందుకే అప్పట్లో ఆర్కే రోజాతో పాటు చెవిరెడ్డి లాంటివారు పెద్దిరెడ్డి విషయంలో చాలా గౌరవభావంతో ఉండేవారు. దానికి ప్రధాన కారణం భయం. అయితే ఇప్పుడు వైసీపీ ఓడిపోయిన తర్వాత పెద్దిరెడ్డి విషయంలో వైసీపీ నేతల తీరు మారింది.

# బడిపిల్లలకు సర్కారు కానుక!

**కృష్ణవరం పాఠశాలలో ఘనంగా**
**'విద్యార్థి మిత్ర' కిట్ల పంపిణీ**
**విద్యా ప్రమాణాల పెంపునకు**
**ప్రభుత్వం పెద్దపీట: దానే రాజు**



**ఎటపాక, జూలై 03 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేస్తూ, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని కృష్ణవరం ఎంపీపీఎస్ పాఠశాల విద్యా కమిటీ (ఎస్ఎంసీ) చైర్మన్ దానే రాజు పేర్కొన్నారు. పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని కృష్ణవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దానే రాజు, ఉపాధ్యాయులు రాజేష్, కావ్యలతో కలిసి విద్యార్థులకు ప్రభుత్వ విద్యా కానుకలను అందజేశారు. విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా అందజేసిన పాఠశాల బ్యాగులు, యూనిఫాంలు, బెల్టులు, షూస్‌లను వారు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ దానే రాజు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా, విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని ఉచితంగా అందించడం ద్వారా వారి చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ రకమైన సదుపాయాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని చదువుల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, పాఠశాల కీర్తిని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 'జనతా వారధి'కి వెల్లువెత్తిన వినతులు

**నెల్లిపాక బీజేపీ కార్యాలయంలో అర్జీల స్వీకరణ**
**రీ-సర్వే తప్పులపై గ్రామస్తుల ఆవేదన**
**న్యాయం చేస్తామని నేతల హామీ**



**ఎటపాక, జూలై 03 (ప్రజాజ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా, నెల్లిపాక గ్రామంలోని మండల బీజేపీ కార్యాలయంలో ఈ వారం ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ముఖ్యంగా ఎటపాక మండలంలో ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ భూముల రీ-సర్వేలో తీవ్ర అక్రమాలు, లోపాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు గ్రామస్తులు నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. పట్టా ఒకచోట ఉంటే.. అధికారులు ఆ భూమిని మరోచోట చూపిస్తున్నారని, దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులకు వినతి పత్రం సమర్పించారు.

**అందరికీ న్యాయం జరిగేలా చూస్తాం: బీజేపీ నేతలు**

భూముల రీ-సర్వే విషయంలో రైతులు, గ్రామస్తులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బీజేపీ నాయకులు భరోసా ఇచ్చారు. సదరు రెవెన్యూ సమస్యలపై సత్వరమే ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎటపాక మండలంలో జరుగుతున్న రీ-సర్వేలోని అన్ని సందేహాలను నివృత్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి రవికుమార్, పలువురు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసేన వైపు చదలవాడ బాబీ దంపతుల అడుగులు

**--పార్టీ చేరికకు దరఖాస్తు అందజేత**
**--పవన్ కళ్యాణ్ ఆశయాలే తమ నిర్ణయానికి ప్రేరణ అన్న బాబీ దంపతులు**
**--జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు,నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ సమక్షంలో దరఖాస్తు**



**కాకినాడ జిల్లా జూలై 03(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి సహకార సంఘం మాజీ అధ్యక్షుడు,సీనియర్ రాజకీయ నాయకుడు చదలవాడ బాబి,ఆయన సతీమణి మహాలక్ష్మి జనసేన పార్టీలో చేరేందుకు దరఖాస్తు సమర్పించారు. కాకినాడలో జనసేన సమాచార సారథుల కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ సామినేని ఉదయభానుకు జిల్లా జనసేన అధ్యక్షుడు తుమ్మల బాబు,జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ సమక్షంలో దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా చదలవాడ బాబి మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు,పార్టీ సిద్ధాంతాలు తమను ఆకట్టుకున్నాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న జనసేనలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో చేరికకు దరఖాస్తు చేసినట్లు చెప్పారు. జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలను విశ్వసిస్తూ వివిధ వర్గాలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోకా శ్రీనివాస్,కమిటీ సభ్యులు తలపంట బుజ్జి తదితరులు పాల్గొన్నారు

## అభయం' యాప్ పై అవగాహన కార్యక్రమం.

**సిఐ. ఎల్. సన్యాసినాయుడు.**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం, పాతపట్నంలోని కిరణ్మయి జూనియర్ కళాశాలలో విద్యార్థినుల భద్రత, మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు మత్తు పదార్థాల నిర్మూలనపై శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ ఎల్. సన్యాసినాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆపద సమయంలో మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అభయం' యాప్ విశిష్టతను ఆయన వివరించారు. ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, వేధింపులకు గురైతే భయపడకుండా తక్షణమే పోలీసులను సంప్రదించాలని ధైర్యం చెప్పారు. అలాగే, యువత డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న!..





**శ్రీవేంకటేశ్వరవేద పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏ.పి.ఎస్.సి.పి.సి.ఆర్)బృందం సందర్శన!..**

**వి.ఆర్.పురం,జులై3(ప్రజాజ్యోతి ప్రతినిధి)** తిరుమలలోని ధర్మగిరి పైఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీవెంకటేశ్వర వేద విజ్ఞానపీఠం,శ్రీవారి పాఠశాల ఎంతో ప్రసిద్ధిచెందినదని ఇక్కడ వేదాలు, ఆగమాలు,స్మార్తము,దివ్య ప్రబంధం, వంటివాటిలో విద్యార్థులకు సాంప్రదాయ విద్యను, ఉచితంగా అందిస్తుందని, వైదిక విద్యావిధానం, అభ్యసనానికి సమగ్రమైన దృక్పధాన్ని ప్రతిబింబించేలా, మేధో, నైతిక, ఆధ్యాత్మికంగా లోతైన ప్రణాళికలు ద్వారా ఆత్మసాక్షాత్కారం, సామూహిక జీవనం,మేధోపరమైన కఠోరతకు ప్రాధాన్యత ఇస్తూ వేద పాఠశాల విద్యార్థులకు తిరుమల తిరుపతి దేవస్థానం, ఆధ్వర్యంలో ఉచితంగా భోజన సౌకర్యాలు కల్పిస్తుందని, ఏ.పి,ఎస్.సి.పి.సి.ఆర్,చైర్మన్ ఏ.వి.ఎస్.ఎస్.ఎన్, రాజు, బృందం సభ్యులు కె.జి వెంకటపద్మాలత,డి శ్రీనివాసమూర్తి, ఉండవల్లి గాంధీ బాబు, చల్లా మధుసూదన్ రావు, స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం,ఇతరసభ్యుల బృందం, వేదవిద్యార్థులతో మమేకమై,వారి విద్యాభ్యాసం,వసతి,ఆహారం, ఆరోగ్యం, మరియు సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సనాతనధర్మ పరంపరను భవిష్యత్ తరాలకు అందిస్తున్న వేదవిద్యార్థులకు, వేదవిద్యతో పాటు ప్రతిబాలుడికి రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కు, ఆరోగ్య హక్కు,రక్షణ హక్కు, అభివృద్ధి హక్కు పూర్తిస్థాయిలో అందేలా చూడటం, ఏ.పి.ఎస్. సి.పి.సి.ఆర్, ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాలలో, పరిశీలించిన ముఖ్య అంశాలు ఈ విధంగా!.. (1:-విద్యార్థుల వసతి "మరియు" పారిశుద్ధ్య సౌకర్యాలు (2:-పోషకాహారం మరియు ఆరోగ్య సంరక్షణ (3:-భద్రతా ప్రమాణాలు (4:-బాలల మానసిక వికాసం మరియు కౌన్సెలింగ్ అవసరాలు (5:-విద్యార్థుల అభిప్రాయాలు, అవసరాలు వేద విద్యను అభ్యసిస్తున్న బాలలు మన సంస్కృతి వారసులని,వారి భవిష్యత్తు భద్రంగా, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేలా అన్ని సంస్థలు బాధ్యతతో పనిచేయాలని కమిషన్ సూచించింది. సంస్కృతి పరిరక్షణతో పాటు బాలల హక్కుల పరిరక్షణ కూడా మన సమిష్టి బాధ్యతగా భావించాలని వివరించారు.



## పెద్దమ్మతల్లి నూతన దేవాలయ నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** మండలంలోని దంచర్ల గ్రామం నందు శ్రీశ్రీ పెద్దమ్మతల్లి నూతన దేవాలయ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని మర్యాదపూర్వ కంగా కలిసి నూతన నూతన దేవాలయ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా దంచర్ల గ్రామస్తులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజే స్తూ నియోజకవర్గంలో ఎక్కడ ఏ నూతన దేవాలయ నిర్మాణం జరిగిన అందుకు తన సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సహకారం మర్చిపోలేనిదని ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు గ్రామ నాయకులు తెలియజేస్తూ దేవి దేవతల ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు



**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సొంత గ్రామమైన కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామం నందు బసవేశ్వర స్వామి దేవాలయం నందు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి మరియు ఎమ్మెల్యే తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి టిడిపి ఇన్చారి గుమ్మనూరు ఈశ్వర్ మరియు గుమ్మనూరు ఈశ్వర్ సోదరుడు గుమ్మనూరు మహీధర్ మరియు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు మరియు వారి కుటుంబ సభ్యులు ధ్వజస్తంభానికి పూజా కార్యక్రమం నిర్వహించి అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 3 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చిందని హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు మడియం చిన్ని తెలిపారు. శుక్రవారం ఉదయం అట్లూరు మండల కేంద్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు సమావేశం భాస్కర్ అధ్యక్షతన సమావేశం జరిగింది సమావేశానికి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని హాజరయ్యారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఊరువాడ తిరుగుతూ యువతి యువకులకు అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని ఇంతవరకు ఇచ్చినటువంటి పాపాన పోలేదన్నారు అలాగే రాష్ట్రంలో వివిధ శాఖలలో ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు అలాగే నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి ఆ హామీలను ఇంతవరకు నెరవేర్చలేదన్నారు ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పడం జరిగిందని అలాగే జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేస్తామని ఇంతవరకు చేయలేదు ఇలా అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు చేయలేదని వారు తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని లేనిపక్షంలో నిరుద్యోగ యువతీ యువకులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో నిరుద్యోగ యువకులు గోపాలయ్య భాస్కర్ చిన్నయ్య బాలకృష్ణ అజయ్ విష్ణువర్ధన్ భానుతేజ గోపాలకృష్ణ వెంకటయ్య కృష్ణయ్య అంజి ఉదయ్ రామ్ చరణ్ మల్లికార్జున అఖిల్ అనిల్ నాని చందు కిరణ్ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిపంటలతో రాష్ట్రం కలకళలాడాలని!..

శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శనం!..

బాలల హక్కుల రక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!..



**వి.ఆర్.పురం,జులై3(ప్రజాజ్యోతి ప్రతినిధి)**రాష్ట్రాభివృద్ధి,చెందాలని, ప్రజలు ఆధ్యాత్మికం వైపుఅడుగులు వేయాలని, వర్షాలు బాగా కురవాలని రైతులు, ప్రజలు, శుఖశాంతులతో ఉండాలని, శ్రీతిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని, ఏ.పి.ఎస్. సి.పి.సి.ఆర్,బృందం సభ్యులు, శుక్రవారం, వి.ఐ.పి,దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ, కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అన్నీరాష్ట్రాల కు బిన్నంగా అభివృద్ధిచెందాలని ఆకాంక్షించానని వివరించారు. ఉపాధి ఉద్యోగ, అవకాశాలు పెరగాలని, పాడిపంటలతో రాష్ట్రం,కలకళలాడాలని వేడుకున్నాన న్నారు. సర్వోజన శుఖునోభవంతు..

## ఔషధం-పవిత్రతల అరుదైన సంగమం

వేపపై వెలసిన రావి చెట్టు...!



**హోళగుంద,జూన్ 03, ప్రజా జ్యోతి న్యూస్ –**స్థానిక మండల కేంద్రంలోని ఎల్.ఎల్.సి అతిథి గృహ ఆవరణంలో వేప చెట్టుపై రావి చెట్టు సహజంగా పెరగడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. విభిన్న గుణాలు కలిగిన ఈ రెండు వృక్షాలు ఒకే చోట పెరగడం ప్రకృతి సమతుల్యతకు, జీవవైవిధ్యానికి ఒక చక్కని ఉదాహరణగా నిలుస్తోంది. పవిత్రమైన రావి, ఔషధ గుణాలున్న వేప ఇలా పెనవేసుకోవడం చూడముచ్చటగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజా దర్బార్': తమ్మినేని గీతా విద్యాసాగర్



**ఆమదాలవలస::: ప్రజా జ్యోతి**నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా 'ప్రజా దర్బార్' నిర్వహిస్తున్నట్లు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యల ను వినతి పత్రాల రూపంలో ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా గీతా విద్యాసాగర్ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సేవలు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తులను స్వీకరించిన వెంటనే ఆమె సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ప్రజలకు అండగా ఉండటమే తమ ప్రధాన ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు పనుల తనిఖీ!..

సీడ్ బాల్స్ పరిశీలన నిమిత్తం!..

చీఫ్ కంజర్వేటర్"ఆఫ్"పారెస్టు(ఐ.ఎఫ్.ఎస్)టి జ్యోతి!..



**వి.ఆర్.పురం,జులై3(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ప్రతిష్టాత్మకంగా తీసుకున్న, అద్భుతమైన నిర్ణయం, సీడ్ బాల్స్, భద్రపరచిన తీరు తెంన్న లు ఆశాజనకంగా ఉన్నాయని, సి.సి.ఎఫ్, రాజమహేంద్రవరం, (ఐ.ఎఫ్.ఎస్) అధికారిణి టి జ్యోతి,స్పష్టం చేశారు.శుక్రవారం డి రవీంద్రనాథ్ రెడ్డి,తో వరరామ చంద్రాపురంలో, పర్యటించారు. పారెస్టు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భం గా, చీఫ్ కంజర్వేటర్ "అఫ్" ఫారెస్ట్స్, రాజమహేంద్రవరం వారు మాట్లాడుతూ, కూనవరం, వరరామచంద్రాపురం, అటవీక్షేత్రాల పరిధిలో పోలవరం ప్రాజెక్టు, (ఇందిరా సాగర్) పనులుతనిఖీ నిమిత్తం పర్యటన చేశామన్నారు. ఇక్కడి పరిస్థితులను ఆడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో, చింతూరు, డివిజనల్ అధికారి,డి రవీంద్రనాథ్ రెడ్డి, (ఐ.ఎఫ్.ఎస్) ఎఫ్.ఆర్.వో,ఎస్ రామకృష్ణ,పి.వి.వి. సత్యనారాయణమూర్తి, కూనవరం అటవీ క్షేత్రధికారులు, వరరామచంద్రాపురం, డిపార్ట్మెంట్,మరియు వారి సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# 12 వ పిఆర్సీ కమిటీ నియమించి ఐ.ఆర్ తక్షణం ఇవ్వాలి

**– యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా డిమాండ్.**



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ జులై 3 (ప్రజా జ్యోతి)**ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12 వ పిఆర్సీని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్ బకాయిలను, డిఏలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం చెన్నూరు మండల విద్యా వనరులు కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆ సంఘ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వంపై అనేక ఆశలు పెట్టుకున్నారని, అయితే ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర నిరుత్సాహంతో ఉన్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, సమస్యలను పరిష్కరించడాన్ని విస్మరిస్తున్నారన్నారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు అవుతున్నా పిఆర్సీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. 11వ పిఆర్సీని సైతం అప్పటి వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్లు ఆలస్యంగా అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు అలాగే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసి, పిఆర్సీ అమలయ్యే వరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 29 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం కొంతమేరకు చెల్లించినప్పటికీ, ఇంకా 25 వేల కోట్ల రూపాయల పైబడి బకాయిలు పేరుకపోయాయన్నారు. వీటి చెల్లింపులలో నిర్దిష్టమైన కాల వ్యవధి లేకపోవడం వల్ల పూర్తిస్థాయిలో బకాయిల చెల్లింపులు జరగడం లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగ్ ఉన్నా పాలకులు కనీసం స్పందించడం లేదని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ చెల్లింపులు లేవని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు లాంటి విధానాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. 2004 కు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలనే కేంద్ర ప్రభుత్వ మెమో 57 సైతం అమలుకు నోచుకోలేదన్నారు. ముఖ్యమంత్రి ఆమోదం పొందినప్పటికీ కాలయాపనలో ఆంతర్యం ఏమిటన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డులపై ఉద్యోగులకు వైద్యం అందడం లేదన్నారు. నగదు చెల్లించి వైద్యం పొందిన మెడికల్ బిల్లులు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆమోదం పొందినప్పటికీ వాటి చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నదని విమర్శించారు. దీనిపై కమిటీ నియమించినా ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టడంలో ప్రభుత్వ అలసత్వం సరికాదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కారణంగా చూపి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నిర్వహించాలని కోవడం తగదన్నారు. విద్యా శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యాహక చట్టం 23(1) సవరణకు కృషి చేయాలని కోరారు. చట్ట సవరణ జరిగే వరకూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ పరీక్షను, ఆఫ్ లైన్ విధానంలో నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చెప్పకపోతే పోరాటానికి సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, నాయకులు రవూఫ్ భాషా, ఎల్లేశ్వర రావు, జి.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలను ప్రైవేటీకరణ చేసే జీవోలను రద్దు చేయాలని సిపిఎం ధర్నా



**గుంతకల్లు జులై 3 (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీలను ప్రైవేటీకరణ చేసి ప్రజల పైన భారాలు మోపే 673, 975 జీవోలను రద్దు చేయాలని గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యదర్శివర్గ సభ్యులు సాకే నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు పెంచిన ఇంటి పన్నులను తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణ ప్రజల మీద భారాలు మోపే విధంగా మున్సిపాలిటీలను ప్రైవేటీక రణ చేస్తూ పురపాలక సంఘం అందిస్తున్న సేవలను ప్రైవేట్ పరం చేసి చెత్త ఎత్తి వేయడంపై, మురికి కాలువ లు శుభ్ర పరచడంపై, వీధిదీపా లపై, పారిశుద్ధ్య పనులపై, పార్కింగ్ ప్లేస్ లపై, పార్కులు ఇలా పురపాలక సంఘం అందిస్తున్న సేవలు అన్నిటిపై పన్నులు విధించాలని673, 975 జీవోల సారాంశం ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ఒకపక్క నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి మరోపక్క డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచేశారు మరి ఇప్పుడు కొత్తగా మున్సిపా లిటీ ప్రైవేటీకరణ పేరుతో ప్రజల పైన భారాలను మోపడానికి ప్రయత్నిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రజల క్షేమం వైపు ఆలోచించాలని 673, 975 జీవోలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహించి, ఈ జీవోల వల్ల ప్రజలకు ఎంత నష్టం కలుగుతుందో తెలుపుతూ ప్రజలంద రినీ ఐక్యం చేసి మున్సిపల్ ఆఫీసు దిగ్బంధం చేస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్ర, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, తిమ్మప్ప, షాషవి అబ్దుల్లా, ఉల్లిగప్ప, ఖాదర్, రాము, మస్తాన్, ఎ.నాగరాజు, మక్బూల్, ప్రభాస్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ అవగాహన వేదిక ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై ఓటర్ లిస్ట్ యొక్క ప్రత్యేక సమగ్ర అవగాహన




**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగం 325 ప్రకారం భారత పౌరుడై 18 సంవత్సరాలు లేదా అంత కంటే ఎక్కువ వయసు ఉన్న వారికి ఓటు హక్కు కల్పించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పన సర్ కోసం ప్రభుత్వం నిర్వహిస్తు న్న కార్యక్రమంలో ఓటర్లకు ఎదురయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకొని సర్ పై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో భారత రాజ్యాంగ అవగాహన వేదిక ఆధ్వర్యం లో గుంతకల్లు లోని అంబేద్కర్ గ్రంథాలయం పక్కన హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బందికి సహాయంగా ఓటర్లకు సర్ పై అవగాహన కల్పించి వారి అనుమానాలను నివృత్తం చేసి దరఖాస్తులను పూర్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధులు అంబేద్కర్ నగర్ నాలుగో వార్డ్ భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధి పాట్నా పాటు రామాంజనేయులు, భారత రాజ్యాంగ అవగాహన వేదిక మహిళా విభాగ అధ్యక్షులు జింకల సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోనాల్ రామ్మూర్తి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఈ కార్యక్రమం పై అవగాహన లేదు కనుక స్వచ్ఛంద సేవా సంస్థలు సామాజిక బాధ్యత కలిగిన పౌరులు ప్రజలకు మంచి అవగాహన కల్పించి అర్హత కలిగిన ప్రతి పౌరుడు పేరు ఓటర్ జాబితాలలో ఉండేలా చూసుకోవడం మన అందరి బాధ్యతను తెలియజేశారు. ఓటు ఎప్పుడైతే ఉంటుందో ఆ ఓటు హక్కును వినియోగిం చుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం లో ప్రజలు ముందుంటారని తెలియజేశారు. ఓటర్లకు సర్ పై అవగాహన కల్పిస్తూ వారు అనుమానాలను నివృత్తి చేస్తూ దరఖాస్తులను పూర్తి చేసి ప్రభుత్వ సిబ్బందికి అలాగే ప్రజలకు సహకరించ డం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం రామాంజనే, యాదవేంద్ర, గుడిసె రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి గారు మాట్లాడుతూ.........




**గుంతకల్ :** ఎస్ ఐ ఆర్ సర్వే వల్ల.... లబోదిబో మంటున్న ఓటర్లు...... వీరభద్రస్వామి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వార్డు, గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసుకొని ఓటర్లు లిస్టు ద్వారా పరిశీలన చేయడంలో పూర్తిగా అధికారులు విఫలమయ్యారు.ఎస్ ఐ ఆర్ కు 2002 సంవత్సర ఓటర్ల లిస్టును ఎందుకు జతపరచాలో ఓటర్లకు అర్థం కావడం లేదు, 2019 ఆధారంగా ఓటర్ను సర్వే చేస్తే తగిన ఫలితాలు అందుతాయి.ఆ విధంగా కాకుండా 2002 సంవత్సర సర్వేను తీసుకుంటే చదువు లేని నిరక్షరాసులు మరి తెలియని వారు కూడా ఈ ఓటర్ లిస్టు ఉండదు. ఓటర్ లింకు కు పాన్ కార్డు, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్ ఇలాంటివి ఓటర్ ని అడిగితే ఇవ్వగలరు.ప్రతి ఓటుకు ఆధార్ కార్డు లింక్ చేస్తే ఆ వ్యక్తికి భారతదేశ వ్యాప్తంగా ఎన్ని ఓట్లు ఉన్నాయో కూడా తెలిసిపోతుంది. మరి పై తెలిపిన వన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసినవే,వాటికి ఈరోజు విలువలు చెల్లాయి. గుంటకల్ నియోజకవర్గంలో 2,52,372 ఓట్లు ఉన్నాయి 27, 418 ఓట్లు నాట్ మ్యాచింగ్ అని మరో ప్రక్క కళ్యాణదుర్గం నియోజకవర్గం లో 2,19 , 591 వేల ఓటు ఉంటే 81 వేల చిల్లర నాట్ మ్యాచింగ్ అని రావడం జరిగింది. ఓటును సరి చేసుకోవడానికి కాళ్లలో చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చాయి.ఆధారంగా పోతే ముస్లిం, ఎస్సీ, ఎస్టీ, ప్రతిపక్ష పార్టీ క్యాడర్లో ఓట్లు గల్లంతు చేయడానికి ఏర్పాటు చేశారని ఓటర్లు భావిస్తున్నారు. గుంతకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాని కూడలిలో ఓటర్ నిబంధనలు పూర్తి వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీగా ఎన్నికల అధికారిని కోరుతున్నాం. డోర్ టు డోర్ కొందరు దీూా లు వెళ్లి ఓటర్ను పూర్తి వివరాలు సేకరిస్తే ఓటరుకు న్యాయం జరుగుతుందని సిపిఐ పార్టీగా మేము భావిస్తున్నాం. వాటిని ఎన్నికల అధికారులకు తెలియజేసే పద్ధతి గా ఉండాలి. కొందరు బిఎల్ఓ లు విధులు సక్రమంగా నిర్వహించడం లేదనేది ఓటర్లు అనుమానిస్తున్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం.. గ్రామాల్లో చైతన్యమే ఆయుధం

-- ఎస్సై అబ్దుల్ నస్సిర్ హుసైన్"

కొతపల్లిలో ఎస్సై అబ్దుల్ నస్సిర్ హుసైన్ అవగాహన సభ

గంజాయి, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై ప్రజలకు కీలక సూచనలు



**మోతుగూడెం, జూలై 3 (ప్రజాజ్యోతి):**ప్రజల భద్రత, యువత భవిష్యత్తు కోసం గ్రామస్థుల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా మోతుగూడెం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ అబ్దుల్ నస్సిర్ హుసైన్ చింతూరు మండలం కొతపల్లి గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అబ్దుల్ నస్సిర్ హుసైన్ మాట్లాడుతూ, గంజాయి సహా అన్ని రకాల మత్తు పదార్థాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగల పేరుతో రహదారులపై గుంపులుగా నిలబడి వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పిస్తూ, మహిళలపై వేధింపులు, అసాంఘిక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పవద్దని ప్రజలకు సూచించారు. ఏదైనా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. "ప్రజలతో మమేకమై భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై అబ్దుల్ నస్సిర్ హుసైన్ చర్యలను గ్రామస్థులు అభినందించారు."

## టీడీపీ సీనియర్ నాయకురాలు మడకం నాగమ్మ కుటుంబానికి అండగా నిలిచిన టీడీపీ నేతలు.. రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత



**కూనవరం, జూలై 3 (ప్రజాజ్యోతి):**కూనవరం మండలం రేగులపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మడకం నాగమ్మ పెద్దకర్మ కార్యక్రమం శుక్రవారం వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కూనవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ తరపున కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేస్తూ, కష్టకాలంలో అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. మడకం నాగమ్మ పార్టీ కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకుని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, బూత్ ఇన్‌చార్జ్ బోడ వెంకటేశ్వర్లు, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ రాము, యూనిట్ ఇన్‌చార్జ్ కుంజ వెంకట్, గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గ ముత్తయ్య, బొగ్గ నాగిరెడ్డి, బూత్ ఇన్‌చార్జ్ వీరభద్రం సోడే తదితరులు పాల్గొన్నారు. మడకం నాగమ్మ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు మరోసారి హామీ ఇచ్చారు.

## నూతన మెడికల్ స్టోర్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి నాయకులు చెన్నబసప్ప,శివ మోహన్ రెడ్డి



**కౌతాళం జూలై 03 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలో శుక్రవారం రోజున నూతన మెడికల్ స్టోర్ ప్రారంభించిన ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్లు జి. చెన్న బసప్ప ధని,బాపురం శివ మోహన్ రెడ్డి కౌతాళంలో వైయస్సార్ కాలనీలో చందన మెడికల్ స్టోర్ ను వీరేష్ ఆహ్వానం మేరకు నూతన మెడికల్ స్టోర్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిక రాష్ట్ర సభ్యులు సిద్దు,భాష, తదితరులు పాల్గొన్నారు

# ఎల్లార్తి దర్గాల నిర్వహణ టెండర్ కైవసం చేసుకున్న టిడిపి నేత మల్లికార్జున

**హోళగుంద, జూలై 03 (ప్రజా జ్యోతి న్యూస్):-** రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాల నిర్వహణ టెండర్లను ఎల్లార్తి గ్రామానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున దక్కించుకున్నారు. విజయవాడలోని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో ఈ టెండర్ల ప్రక్రియ అధికారికంగా నిర్వహించబడింది. టెండర్ దక్కించుకున్న అనంతరం ఎల్లార్తి మల్లికార్జున మాట్లాడుతూ.. ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి సహకారం, ప్రోత్సాహంతోనే ఈ టెండర్ సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. దర్గాల నిర్వహణను అత్యంత భక్తిశ్రద్ధలతో, పారదర్శకంగా నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని వసతులు కల్పిస్తామని ఎల్లార్తి మల్లికార్జున స్పష్టం చేశారు. ఈ టెండర్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి వర్యులు ఎన్.ఎమ్.డి. ఫరూక్,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఖాజా సాహెబ్ తదితరులకు మల్లికార్జున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, ఎల్లార్తి గ్రామ ప్రముఖులు పాల్గొని మల్లికార్జున గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వేడంగి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్స్ పుస్తకాల పంపిణీ.




**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జులై 3.** స్థానిక దాతలు, ఎంపీడీఓ బొలిశెట్టి రాంప్రసాద్, బెల్లాల మహేష్ (యన్ అర్ ఐ) లు వేడంగి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందచేసిన నోట్స్ పుస్తకాలను విద్యా కమిటీ చైర్మన్ యడ్ల ప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి పెద్దిరాజు ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతి రాజు,మరియు తెలుగు తమ్ముళ్లు



**కౌతాళం జూలై 03 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళం గ్రామానికి చెందిన కోడిగుడ్ల రామాంజిని కుమార్తె వివాహం కోసిగి మండలం చిన్న బొంపల్లి గ్రామంలో పెళ్లి ఘనంగా చేయడం జరిగింది,కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దాంపత్య జీవితం ఆనందంగా నూరేళ్లు జీవించాలని ఆశీర్వచనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,కౌతాళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ రాజనంద్ తెలుగు యువత నాయకులు ముఖన్న గొట్టయ్య, తాయన్న తెలుగుదేశం కార్యకర్తలు మరియు, తదితరులు పాల్గొన్నారు

# సర్-2026 ప్రత్యేక ప్రచార దినాలను విజయవంతం చేయాలి






**కౌతాళం జూలై 03 ప్రజా జ్యోతి** ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు శనివారము మరియు ఆదివారము రోజున సర్-2026 ప్రత్యేక ప్రచార దినాలుగా నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా మండల పరిధిలోనే ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు, బిఎల్వోలు మరియు ఇతర ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ ప్రాంతాల్లోనే ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి క్రింది కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించబడింది. సర్ మ్యాపింగ్, ఎలక్షన్ ఫార్మ్ పంపిణి,ఎలక్షన్ ఫార్మ్ డిజిటలైజేషన్ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు సోమవారానికి ముందే నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో పాటించాల్సి ఉంటుంది అందువల్ల ప్రతి అధికారి లక్ష్యసాధనకై ప్రత్యేక దృష్టి సాధించి సమన్వయంతో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని సూచించబడింది. ప్రత్యేక ప్రచార దినాల్లో పై అధికారులు అవతల మండలంలోని ఏ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉన్నందున ప్రతి బిఎల్వోలు, సూపర్వైజర్లు మరియు సంబంధిత అధికారి విధి నిర్వహణ ప్రాంతంలో అందుబాటులో ఉండి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాల్సి ఉంటుంది. అదేవిధంగా మండల ప్రజలందరికీ ఒక ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా సర్-2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న డిజిటిలైజేషన్ ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలి. సూచించిన ఆధార పత్రాలను సమర్పించి నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయించాలి. ప్రజలు సహకారంతోనే సర్- 2026 కార్యక్రమాన్ని కౌతల మండలంలోని 100 శాతం విజయవంతంగా పూర్తి చేయడం సాధ్యమవుతుంది అందువల్ల ప్రతి కుటుంబం ఈ ప్రత్యేక ప్రచార దినాల్లో ఎన్నికల సిబ్బందికి సంపూర్ణ సహకారం అందించాలని కోరడమైనది.

## భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి: మమతా గుప్తా



**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** వాతావరణ సమతుల్యత పర్యావరణ పరిరక్షణకు, భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు మమతా గుప్తా కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, న్యూఢిల్లీ ఆర్‌డబ్ల్యూడబ్ల్యూసీఓ చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా, దక్షిణ తీర రైల్వే మహిళా సంక్షేమ సంస్థ, గుంతకల్లు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక చందమామ స్కూల్ (నార్త్)లోదక్షిణ తీర రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు మమతా గుప్తా మార్గదర్శకత్వంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో దక్షిణ తీర రైల్వే మహిళా సంక్షేమ సంస్థ , కార్యదర్శి దీపిక తో పాటు సంస్థ సభ్యులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, పచ్చని భవిష్యత్తు కోసం తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు. ఈ సందర్భంగా మమతా గుప్తా మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో వృక్షారోపణకు ఉన్న ప్రాధా న్యతను వివరించి, భావితరా ల కోసం ప్రతి ఒక్కరూ మొక్క లు నాటి వాటిని సంరక్షించ డం ద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## క్రైస్తవ దినోత్సవ కార్యక్రమం,



**డోన్ ( ప్రజా జ్యోతి) జూలై 3**నంద్యాల జిల్లాడోన్ పట్టణంలోని శుక్రవారంస్థానిక 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డోన్ టౌన్ క్రిస్టియన్ మైనారిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ రత్నాల బాబు, సెక్రటరీ ఆదాము ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ, యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, దయ, సేవా భావాలను ఆచరణలో చూపించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సమాజంలో పేదవాలను ఇబ్బందుల్లో ఉన్నవారిని ఆదుకోవడం మన సంపాదనలో కొద్ది భాగం సహాయం చేయడం, ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రిలోని రోగులు, వారి బంధువులకు ప్రేమతో భోజనాన్ని అందించి వారి క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో సంఘ సభ్యులు, విశ్వాసులు, స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆసుపత్రి సిబ్బంది, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. సేవా కార్యక్రమానికి పాస్టర్ ప్రవీణ్ కుమార్, సుధాకర్, లాలూ భాష, ప్రవీణ్ కుమార్, జెస్రూన్, మనిధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం రమణీయం .....కమనీయం....





**చాగలమర్రి , జులై 03( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మూడురాళ్లపల్లె గ్రామంలో శుక్రవారం శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం భక్తుల చెంతన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి దుర్భాక అనిల్ కుమార్ శర్మ వేంకటేశ్వర స్వామి కళ్యాణం చరిత్రను తలపిస్తూ ప్రతి ఒక్కరికి కన్నుల పండువగా చూసేలా కమనీయంగా రమణీయంగా నిర్వహించారు. ఈ కల్యాణానికి విశిష్ట దాతలుగా దూదేకుల రఫీ ధర్మపత్ని సుమలత కుమార్తెలు ఇషిక హన్విక కుటుంబసభ్యులు కళ్యాణంలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం ఆలయ కార్యకర్తల సమక్షంలో ఉభయదాతలకు శాలువ కప్పి పూలమాల వేసి సత్కరించారు. స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పులి చిన్న ఓబుల్ రెడ్డి (రిటైర్డ్ ఇంజనీర్ ) ధర్మపత్ని పద్మావతి పులి చిన్న ఓబుల్ రెడ్డి ధర్మపత్ని విజయమ్మ రామేశ్వర రెడ్డి కొత్త రామచంద్రా రెడ్డి సుదర్శన్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మెడికల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి



**కౌతాళం జూలై 3 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలో శుక్రవారం రోజున నూతన మెడికల్ స్టోర్ ప్రారంభశీ సందర్భంగా ముఖ్య అతిథిగా కౌతాళం వైస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లద ఆచారి కౌతాళంలో వైయస్సార్ కాలనీలో చందన మెడికల్ స్టోర్ ను వీరేష్ ఆహ్వానం మేరకు నూతన మెడికల్ స్టోర్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాల్ దినకర్,మాజీ ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య మండల నాయకులు వడ్డే రాము,సమ్మద్, మరియు కార్యకర్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని త్వరగతిన పూర్తి చెయ్యాలి...

:-(సర్) ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య

:-గ్రామ మరియు నియమించిన అధికారులు సమిష్టిగా కృషి చేసి పూర్తి చెయ్యాలి...

కౌతాళం మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు



**కౌతాళం జూలై 03 ప్రజా జ్యోతి** శుక్రవారం రోజున మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం గోతులదొడ్డి గ్రామం నందు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో పాల్గొని ఓటర్ల జాబితా పరిశీలించి సంబంధిత ఫారంలను అధికారులచే పూర్తి చేయించి వారికి అవగాహన కల్పించడం జరిగినది.దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవుతూ సహకరించి పారదర్శకత కూడిన ఓటర్ల జాబితా తయారుచేసుకుందని తెలియజేస్తూ,దీని ద్వారా నకిలీ, చనిపోయిన వారికి వివరాలు సేకరించి వీటిని తొలగించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే బాధ్యత ప్రభుత్వం మరియు సామాన్యుడు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొనడం జరిగినది

## ఆపద్బాంధవుల ఆదుకున్న ఎమ్మెల్యే జయరాం కుటుంబానికి జీవితాంతం గుర్తుంచుకుంటాం



**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీలంక కొట్టాల నందు నివసిస్తున్న లక్ష్మీ నరసమ్మ భర్త మునిస్వామి కు గత కొన్ని రోజులు క్రితం యాక్సిడెంట్ జరిగింది. అప్పుడు ఎమ్మెల్యే జయరాం దృష్టికి తీసుకు వెళ్ళాము, ఏమ్మెల్యే సహృదయంతో వారికి ప్రతి నెల 4000 రూపాయలు పెన్షన్ ఎమ్మెల్యే సొంత నిధులతో పెన్షన్ ఇస్తున్నారు. మునిస్వామి నివసిస్తున్న ఇల్లు పడిపోయింది అప్పుడు మీడియా మిత్రులు సహకా రంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లితే అయన మంచి మనసుతో ముందుకు వచ్చి కొత్త ఇంటిని రేకులతో నిర్మించి నివాసం కల్పించరు, ఏమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి, మరియు మండలం ఇంచార్జి నారాయణ స్వామికి మునిస్వామి, భార్య లక్ష్మీ నరసమ్మ మరియు సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలైన తోక భారతి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా మరి ముఖ్యంగా మీడియా మిత్రుల కు, సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలైన తోక భారతి, మల్లికా, ఆర్ ప్రవీణ్ కుమార్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## డోన్ శక్తి టీం ప్రజలకు అవగాహన కార్యక్రమం,



**డోన్ ( ప్రజా జ్యోతి) జూలై 3**డోన్ సబ్ డివిజనల్ శక్తి టీం, ఆదేశాల మేరకు శుక్రవారం సూచన మేరకు డోన్ టౌన్ ఆధ్వర్యంలో సుందర్ సింగ్ కాలనీలో మహిళలకు శక్తి యాప్,గురించివివరించి నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, మహిళలపై సమాజంలో జరిగే అత్యాచారాల గురించి ఎవరైనా మహిళల పట్ల, చెడుగా, దురుసుగా, ప్రవర్తించిన వెంటనే విమర్జెన్సీ కాల్ 112,100 కు ఫోన్ చేయవలెనని, చిన్నపిల్లలకు బాల్యవివాహాలు జరిగినట్లు సమాచారం తెలిసిన,1098 కుఫోన్ చేయవలెనని, సైబర్ నేరములు జరిగిన 1930 కి ఫోన్ చేసి కంప్లైంట్ చేయవలనని మరియు ఫేక్ మెసేజెస్ వచ్చినవాటిని ఓపెన్ చేయరాదని,సీఐ ఇంతాజ్ భాష ప్రజలకు తగు జాగ్రత్తలు చెప్పడం, సూచనలు ఇవ్వడం జరిగినది, అవేర్నెస్ ప్రోగ్రాం విజయవంతం చేయడమైనది. కార్యక్రమంలో, పోలీస్ బృందం, కాలనీవాసులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులకు నగదు బహుమతులు విద్యా సామాగ్రి పంపిణీ.





**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం జూలై 3** వేడంగి శివారు బోల్లేటిగుంట మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు స్థానిక మూర్తి గొల్ల ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ రూ.20వేలు విలువైన ప్రతిభా నగదు ప్రోత్సాహక బహుమతులు, రూ.15వేలు విలువైన విద్యాసామాగ్రిని అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలు గొల్ల రాజు గొల్ల విజయభాస్కరరావులు గత విద్యా సంవత్సరం లో అత్యధిక మార్కులతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రశంసా పత్రాలు, విద్యాసామాగ్రి స్వయంగా పంపిణీ చేశారు. ప్రతి ఏటా జూన్ నెలలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు, క్లస్టర్ హెచ్ఎం సి హెచ్ శివ జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు స్థానిక యూత్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రస్టీ గొల్ల రాజు దంపతులను సత్కరించారు. గొల్ల విజయభాస్కరరావు కుటుంబ సభ్యులను అభినందించారు.

# ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి

రూ.6.16 కోట్ల బీటీ రోడ్డు నిర్మాణానికి నేడు శంకుస్థాపన

గౌరీదేవిపేట--మాధవరావుపేట రహదారికి కూటమి ప్రభుత్వ భారీ నిధులు

ప్రజలు, పార్టీ శ్రేణులు భారీగా పాల్గొనాలని దొంతు మంగేశ్వరరావు, కానూరి బుల్లబ్బాయి పిలుపు



**ఎటపాక, జూలై 03 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించనున్న ఎమ్మెల్యే అధికారిక కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ సీనియర్ నాయకులు దొంతు మంగేశ్వరరావు, కానూరి బుల్లబ్బాయి పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం గన్నేరుకోయ్యపాడు గ్రామంలో నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గౌరీదేవిపేట బస్టాండ్ నుంచి మాధవరావుపేట వరకు ఉన్న రహదారి దశాబ్దాలుగా అధ్వాన్నంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి కూటమి ప్రభుత్వంతో సమన్వయం చేసి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవతో గౌరీదేవిపేట నుంచి మాధవరావుపేట వరకు బీటీ రహదారి నిర్మాణానికి రూ.6 కోట్ల 16 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పనులకు శనివారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. శంకుస్థాపన అనంతరం స్థానిక చర్చి హాస్టల్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. నియోజకవర్గ, జిల్లా, మండల, గ్రామ కమిటీల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు సాయి, స్థానిక నాయకులు అమరవరపు రాము, చంద్రు రాజా, మాజీ సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, మాజీ ఉపసర్పంచ్ మడకం నరసింహారావు, బొమ్మగాని రమేష్, పల్లంటి రాము, దారా చంద్రరావు, పుల్లారావు, కొండయ్య, యేసు, సాయితేజ, మోహన్‌రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీని వీడి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక





**కౌతాళం జూలై 03 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని పొదలకుంట గ్రామం మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి సమక్షంలో పొదలకుంట గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలు ఎం. బసిరెడ్డి గౌడ్,బుసప్ప గౌడ్,శరణప్ప గౌడ్,అమ్రేష్ గౌడ్,చెన్న బసవ గౌడ్, మాంతమ్మ, అన్నపూర్ణ,రేణుకమ్మ వారి కుటుంబ సభ్యులు వైయస్సార్సీపి తీర్థం పుచ్చుకున్నారు.వారు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో తమకు ఎటువంటి పొలం విషయం న్యాయం జరగలేదని,అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలు నెరవేర్చలేదని ముఖ్యంగా ఆడబిడ్డలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 ఇస్తామని చెప్పి ఇంతవరకు కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇవ్వలేదని మరియు వృద్ధాప్య పింఛన్ 50 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వారికి పింఛన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని అలాగే కౌలు రైతులకు రైతు భరోసా కింద ఎటువంటి పెట్టుబడి సాయం ఇవ్వలేదని ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నందువలన వారు టిడిపిని వీడి వైయస్సార్సీపీలోకి రావడం జరిగిందని వాపోయారు.అలాగే రానున్న రోజులలో తమ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించుకొని మరియు మంత్రాలయం నియోజకవర్గంలో ఐదోసారి ఎమ్మెల్యే బాలనాగి రెడ్డిని గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు.అలాగే ఎమ్మెల్యే కూడా మాట్లాడుతూ మీకు మీ గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకుని వస్తే కచ్చితంగా నెరవేరుస్తానని ఆ గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కురువ మల్లయ్య,చాగి చంద్రయ్య, ముకయ్య,మాల సోమనాథ, వెంకోబ, నాగేష్,మహాదేవ నర్సారెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ సర్వే వల్ల..... లబోదిబో మంటున్న ఓటర్లు........

వార్డు, గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసుకొని ఓటర్లు లిస్టు ద్వారా

పరిశీలన చేయడంలో పూర్తిగా అధికారులు విఫలం: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి



**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** ఎస్ ఐ ఆర్ సర్వేలో వార్డు, గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసుకొని ఓటర్లు లిస్టు ద్వారా పరిశీలన చేయడంలో పూర్తిగా అధికారులు పూర్తిగా విఫలమవడంతో ఓటర్లు లబోదిబో అంటున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కు 2002 సంవత్సర ఓటర్ల లిస్టును ఎందుకు జతపర చాలో ఓటర్లకు అర్థం కావడం లేదు, 2019 ఆధారంగా ఓటర్ను సర్వే చేస్తే తగిన ఫలితాలు అందుతాయి. ఆ విధంగా కాకుండా 2002 సంవత్సర సర్వేను తీసుకుం టే చదువు లేని నిరక్షరాసులు మరి తెలియని వారు కూడా ఈ ఓటర్ లిస్టు ఉండదు. ఓటర్ లింకు కు పాన్ కార్డు, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్ ఇలాంటివి ఓటర్ ని అడిగితే ఇవ్వగలరు, ప్రతి ఓటుకు ఆధార్ కార్డు లింక్ చేస్తే ఆ వ్యక్తికి భారతదేశ వ్యా ప్తంగా ఎన్ని ఓట్లు ఉన్నాయో కూడా తెలిసిపో తుంది. మరి పై తెలిపిన వన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసినవే, వాటికి ఈరో జు విలువలు చెల్లాయి. గుంతకల్లు నియోజకవర్గంలో 2,52,372 ఓట్లు ఉన్నాయి 27, 418 ఓట్లు నాట్ మ్యాచిం గ్ అని, మరో ప్రక్క కళ్యాణ దుర్గం నియోజకవర్గం లో 2,19 , 591 వేల ఓటు ఉంటే 81 వేల చిల్లర నాట్ మ్యాచిం గ్ అని రావడం జరిగింది. ఓటును సరి చేసుకోవడానికి కాళ్లలో చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చాయి. సర్ ఆధారంగా పోతే ముస్లిం, ఎస్సీ, ఎస్టీ, ప్రతిపక్ష పార్టీ క్యాడర్లో ఓట్లు గల్లంతు చేయడానికి ఏర్పాటు చేశార ని ఓటర్లు భావిస్తు న్నారు. గుంతకల్లు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాని కూడలిలో ఓటర్ నిబంధనలు పూర్తి వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీగా ఎన్నికల అధికారిని కోరుతున్నాం. డోర్ టు డోర్ కొందరు బి ఎల్ ఓ లు వెళ్లి ఓటర్ను పూర్తి వివరాలు సేకరి స్తే ఓటరుకు న్యాయం జరుగుతుందని సిపిఐ పార్టీగా మేము భావిస్తున్నాం. వాటిని ఎన్నికల అధికారులకు తెలియజేసే పద్ధతిగా ఉండాలి. కొందరు బిఎల్ఓ లు విధులు సక్రమంగా నిర్వహించడం లేదనేది ఓటర్లు అనుమానిస్తున్నారని తెలిపారు.

## కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరిన విద్యార్థుల యూనిఫారాలు-షూలు..



**కంబదూరు జూలై 3:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చేరిన విద్యార్థుల యూనిఫారాలు, షూలు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల యూనిఫారాలు, షూలు ,చేరుతున్నాయి మండల విద్యాధికారులు మదన్మోహన్, ఉమాపతి,ల పర్యవేక్షణలో ఆయా పాఠశాలలకు వాటిని శాఖల వారీగా వేగంగా పంపిణీ చేస్తున్నారు.మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూనిఫాంలు, షూలను సరఫరా చేస్తున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల విద్యాభారం తగ్గించడంతో పాటు నాణ్యమైన విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా యూనిఫాంలు, షూలు అందజేస్తోందన్నారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మండల విద్యాధికారి పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బి.ఎల్.ఓలతో కమిషనర్ హరిప్రసాద్ సమీక్ష




**బేతంచర్ల, జూలై 3,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓలు)తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఓటరు గుర్తింపు కార్డు కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, అర్హత కలిగిన యువతీ, యువకులందరినీ ఓటర్లుగా నమోదు చేసే విషయంలో బి.ఎల్.ఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, చిరునామా మారిన వారి వివరాలను సకాలంలో సవరించడం వంటి పనులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ ప్రక్రియలో బి.ఎల్.ఏలు కూడా బి.ఎల్.ఓలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేసి ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని కమిషనర్ హరిప్రసాద్ అధికారులకు సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ మారుతి, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ తస్లీమా, మున్సిపల్ అధికారులు, సూపర్వైజర్లు, పట్టణ పరిధిలోని బి.ఎల్.ఓలు, పొదుపు ఆర్పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వంగవీటి జయంతి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి:

**గోకవరం నాగమణి**



**గోకవరం ప్రజా జ్యోతి ప్రతినిధి జులై 03 :** గోకవరం మండలంలో శనివారం కాపు నేత వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ నాగమణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగా జయంతిని పురస్కరించుకొని ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యువత అనవసర ఘర్షణలకు తావివ్వి పోలీసు కేసుల్లో ఇరుక్కోవద్దని, శాంతిభద్రతలకు సహకరించాలని ఆమె కోరారు. ముఖ్యంగా బైక్ సైలెన్సర్ తీసేసి బైక్ లు నడిపిన. భయంభ్రాంతులు గురిచేసిన. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి మీద తగిన చర్యలు తీసుకుంటామని అలాగే కేసులు నమోదు చేస్తామని. శుక్రవారం మీడియాకి సమాచారం అందించారు...

## ఓటరు సమగ్ర సర్వేపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నగేష్..



**కంబదూరు జులై 3:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో (ఎస్ ఐ ఆర్) పై శుక్రవారం ఆ గ్రామ కమిటీ అధ్యక్షుడు నగేష్, ఆధ్వర్యంలో ఓటరు సమగ్ర సర్వే పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువకుడిగా సామాజిక బాధ్యతను గుర్తించి ఉత్సాహంగా గ్రామంలోని 213, 214, 215, 216 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ, “ఓటు అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఆయుధం. మన భవిష్యత్తును నిర్ణయించే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే హక్కు ప్రతి ఓటరికి ఉంది. అలాంటి అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది” అని పేర్కొన్నారు.(ఎస్ ఐ ఆర్) ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలో ఉన్న తప్పులు, వివరాల మార్పులు, చేర్పులు, తొలగింపులు వంటి అంశాలను సరిచేసుకునే అవకాశం ఉందని గ్రామస్తులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామస్థులు నగేష్ చేపట్టిన అవగాహన కార్యక్రమాన్ని అభినందిస్తూ, యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది షేక్షావలి ,సోమశేఖర్, డీలర్ల ఉపాధ్యక్షుడు మారుతి తిమ్మరాజు ,కార్తీక్ , తలారి రాము, ఉప్పర రమేష్, మారన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి ముఖం ద్వారం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు జులై 03(ప్రజా జ్యోతి ):** గుడికల్ గ్రామంలో నిర్వహించిన శ్రీ నోడలయ్య ఆంజనేయస్వామి వారి ద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ శ్రీ నోడలయ్య ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆంజనేయస్వామి వారి అనుగ్రహంతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కందనాతి గ్రామంలోని మారెమ్మ అవ్వ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# పాముకాటుతో మహిళ మృతి.. అత్యవసర వైద్య సేవలపై ప్రజల ఆందోళన



**బేతంచెర్ల, జూలై 3,(ప్రజా జ్యోతి)** నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణం హనుమాన్ నగర్ కాలనీ చెందిన కురువ రామకృష్ణ భార్య కురువ మాధవి (40) పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మృతురాలికి కొడుకు, కుమార్తె ఉన్నారు. ఏఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, గురువారం రాత్రి పశువులకు మేత వేయడానికి వెళ్లిన సమయంలో ఆమెకు పాము కాటు వేసింది. వెంటనే ఆమెను బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయగా, మార్గమధ్యంలో ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.ఈ ఘటనతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. వర్షాకాలంలో రైతులు, రైతు కూలీలు, పశువుల కాపరులు తరచూ పాముకాటుకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. పాముకాటు బాధితులకు సకాలంలో యాంటీ-స్నేక్ వెనం ( ఎ ఎస్ వి), అవసరమైన అత్యవసర చికిత్స, శిక్షణ పొందిన వైద్య సిబ్బంది, ఆక్సిజన్, వెంటిలేటర్ వంటి ప్రాణరక్షక సదుపాయాలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించే ప్రక్రియ కూడా వేగవంతంగా ఉండాలని సూచిస్తున్నారు.కురువ మాధవి మరణానికి దారితీసిన పరిస్థితులపై సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు సమగ్రంగా పరిశీలించి, చికిత్స ప్రక్రియపై స్పష్టత ఇవ్వడంతో పాటు అవసరమైతే లోపాలను సరిదిద్దాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. భవిష్యత్తులో పాముకాటుతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు. పాముకాటు ఘటనలు ప్రతి వర్షాకాలంలో పునరావృతమవుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, తక్షణ వైద్య సేవలు, యాంటీ-స్నేక్ వెనం నిల్వలు, వేగవంతమైన అంబులెన్స్ సౌకర్యాలు కల్పించడం ద్వారా ఎన్నో అమూల్యమైన ప్రాణాలను కాపాడవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఓటరు జాబితా సవరణకు నేడు, రేపు ప్రత్యేక డ్రైవ్

### ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ..

### ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి. తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డి



**కౌతాళం,జూలై 03 ప్రజా జ్యోతి** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా జూలై 4 (శనివారం), జూలై 5 (ఆదివారం) ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డి తెలిపారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించే లక్ష్యంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ రెండు రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) ఇంటింటికీ వెళ్లి ఇప్పటికే ఓటర్లకు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి సేకరిస్తారని తెలిపారు. ఫారాల్లో అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి అందించాలని ప్రతి ఓటరిని కోరారు.అలాగే రాజకీయ పార్టీలు నియమించిన బూత్ స్థాయి ఏజెంట్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఎన్నికల అధికారులకు సహకరించాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతోనే తప్పులులేని, విశ్వసనీయమైన ఓటరు జాబితా సిద్ధమవుతుందని పేర్కొంటూ, మండలంలోని ప్రతి ఓటరు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకుని ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలని తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సభకు దొడియం గ్రామం నుంచి భారీగా తరలిన టీడీపీ శ్రేణులు



**ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** ముఖ్యమంత్రి సభ విజయవంతం చేయాలనే లక్ష్యంతో మైలవరం మండలం దొడియం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రత్యేక బస్సులో సభా వేదికకు బయలుదేరారు. సభకు హాజరయ్యేందుకు గ్రామ ప్రజలు తెల్లవారుజామునే ఉత్సాహంగా చేరుకుని, పార్టీ జెండాలు, నినాదాలతో సందడి చేశారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వినేందుకు గ్రామం నుంచి యువకులు, రైతులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. గ్రామంలో పార్టీ శ్రేణుల్లో కనిపించిన ఉత్సాహం సభపై ఉన్న ఆసక్తిని ప్రతిబింబించింది.ఈ కార్యక్రమంలో వడ్డికాసులు, శ్రీనివాసుల రెడ్డి, గోదా భాస్కర్ రెడ్డి, ఏడుకొండలు, భాస్కర్ రెడ్డితో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. సభ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ వారు ఐక్యంగా బయలుదేరి పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.దొడియం గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సీఎం సభ అనంతరం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమంపై మరింత అవగాహన కలుగుతుందని పాల్గొన్న నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎటపాకలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి నేడు విస్తృత పర్యటన

**బీటీ రోడ్డు శంకుస్థాపన, విద్యుత్ లైన్ ప్రారంభం, పలు కుటుంబాల పరామర్శ**



**ఎటపాక, జూలై 03 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి శనివారం (జూలై 4) ఎటపాక మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటలకు పీఐయూ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న మాధవరావుపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి గౌరీదేవిపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఉదయం 11 గంటలకు తోటపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్‌ను ప్రారంభించనున్నారు. ఉదయం 11.30 గంటలకు పురుషోత్తపట్నం గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులను వారి నివాసంలో పరామర్శించి ఓదార్చనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు మాతృవియోగంతో ఉన్న చేకూరి కృష్ణయ్య కుటుంబ సభ్యులను, మధ్యాహ్నం 2 గంటలకు ఐటీడీపీ అధ్యక్షుడు బాచినేని శ్రీకాంత్ కుమారుడికి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం గ్రామంలో మాతృవియోగంతో బాధపడుతున్న సీనియర్ నాయకుడు కరి శ్రీను కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమాలకు కూటమి పార్టీల మండల అధ్యక్షులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న సభ్యులు, అనుబంధ కమిటీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే కార్యాలయం కోరింది.

## కరెంట్ లైన్ మ్యాన్ మనోహర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి**



**సంబేపల్లి జూలై 03 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో కరెంటు శాఖతో మృతి చెందిన మనోహర అనే వ్యక్తి టెంపర్ వరి లైన్మెన్ దగ్గర పనిచేస్తున్నడు.ఇతను లైన్ మీద పోలు పనిచేస్తున్న సమయంలో ఇతనికి తెలియకుండా లైన్ ఆన్ చేయడం జరిగింది. ఇటువంటి అధికారులు వారి దగ్గర పని చేస్తున్నటువంటి ఆయనకే ఈ విధంగా జరిగిందంటే సామాన్యమైన అమాయకులైన రైతులను మరింతగా ఈ కరెంటు అధికారులు చూస్తారో వీరిపైన తగిన చర్యలు తీసుకొని ఆయన కుటుంబానికి న్యాయం చేసే విధంగా అధికారులు కానీ నాయకులు కానీ మనోహర్ అనే వ్యక్తికి 10 లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలని మేము రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం

## రిజనులపై ప్రభుత్వ నిర్లక్ష్యం దారుణం

**సుగాలి బిడికికి వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి**

**సిద్ధిగాల్ల శ్రీనివాసులు**



**రామాపురం జూలై 03 ప్రజా జ్యోతి** రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లి గ్రామ పరిధిలోని మేదరపల్లి సుగాలి బిడికిలో గిరిజనులు కనీస మౌలిక సదుపాయాలు లేక నరకయాతన అనుభవిస్తున్నారని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.శుక్రవారం సిపిఐ బృందంతో కలిసి సుగాలి బిడికిని సందర్శించిన ఆయన అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర, లు మాట్లాడుతూ గత 3 నెలలుగా త్రాగునీరు లేక గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా గిరిజనులకు త్రాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి కనీస సౌకర్యాలు కూడా అందకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే గిరిజనులను గుర్తు చేసుకునే నాయకులు, ఇప్పుడు వారి బాధలను పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సుగాలి బిడికికి తక్షణమే త్రాగునీటి సౌకర్యం కల్పించి, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో గిరిజనులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, మహిళా సమాఖ్య నాయకులు, గిరిజన కుటుంబాలు పాల్గొన్నారు.

# రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి




## కాట్రేనికోన మండల వ్యవసాయ అధికారి

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన రైతు సేవ కేంద్రం నందు ముమ్మిడివరం బ్లాక్ ఆత్మ సౌజన్యం తో మండల వ్యవసాయాధికారి బి. మృదుల వారి ఆధ్వర్యంలో రైతులందరికి ప్రకృతి వ్యవసాయం ,భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పంట సాగు మరియు నానో సాంకేతికత ఆధారిత పోషకాలు వినియోగం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జిల్లా ఏరువాక కేంద్రం ఐతీ. నందకిశోర్ గారు విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జీవన ఎరువులు వాటి ప్రాముఖ్యత ,చిరుసంచులు ప్రదర్శన ( మినికిట్స్) పై రైతులు కు అవగహన కలిపిశీచడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రైతులు కు ఖరీఫ్ కు అనుకూలమైన రకాలు అయినటువంటి వీజవీ–140,7038 (2) చొప్పున రైతులకు అందజేసి వాటి ప్రాముఖ్యత వివరించడం జరిగింది..మండల వ్యవసాయాధికారి వారు మాట్లాడుతూ రైతులు అందరు వరి నారుమడులు త్వరితగతిన వేసుకుని నాట్లు తొందరగా పూర్తిచేసుకోవాలి నారుమడులు వేసుకునే ముందు తప్పని సరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి అని చెప్పడం జరిగింది..విత్తన మొలక శాతం కట్టుకున్న తరువాతనే రైతులు నేరుగా నారుమడి వేసుకోవాలి అని చెప్పడం జరిగింది. పంట వేసిన తరువాత పంట నమోదు చేసుకుని దాని ద్వారా పంటకు కావలిసిన ఎరువులను ఖజూఖఅఎం ఖజూజూ ద్వారా రైతులు ఎక్కడైనా తీసుకునే విధముగా వెసులుబాటు ఉంది కావున పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలి చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో పైన చెప్పిన శిక్షణా కార్యక్రమంకి సంబంధించి రైతులు కు సర్టిఫికెట్లు అంద జేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రైతులు ,కాట్రేనికోన ఝఝ లు మనోజ్, సుధ,దేవేంద్ర పాల్గొన్నడం జరిగింది..

# ఇరమండ కాలవను పూడ్చేచేశారు.





**ఉప్పూడి రైతులు ఆందోళన.**

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** ఏ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పంటచెలలో ఉన్న నీరు పంటబోదెలు ద్వారా క్రిందకు దిగకపోవడంతో పంటచేలు పూర్తిగా ముంపుకు గురై సాగుకు నోచుకోవడం లేదని ఉప్పూడి గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు.రైతులు చెప్పిన వివరాలు ప్రకారం అయినాపురం కెనాల్ నుండి,ఉప్పూడి గ్రామం మీదుగా ప్రవహించే పంటబోదెను కొంతమంది ఆక్వా రైతులు పూడ్చి వేయడంతో పంటచేలు పూర్తిగా నాశనం అవుతున్నాయన్నారు. ఉప్పూడి గ్రామంలో సుమారు 450 ఎకరాలు వరి పంటను సాగు చేస్తున్నామని,వరి సాగు చేయడం ద్వారానే మా కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అలాంటి వరి పంటచేలకు జీవనాడిగా ఉండే పంటబోదులు,ఉప్పూడి గ్రామంనుండి కాట్రేనికోన మెయిన్ ఉప్పుకాలువ వరకు సుమారు రెండు వందల మీటర్లమేరకు ర్యాలీ శివరావు,ఉయ్యూరు గోపాలం,ర్యాలీ శ్రీరామ్మూర్తి అనే రైతులు రొయ్యల సాగు చేస్తుండడంతో పంటబోధులను పూడ్చి వేశారని గత నెల 15వ తారీఖున ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేశామన్నారు.15 రోజులు గడుస్తున్న ప్రభుత్వం వారు రైతులకు ఎటువంటి పరిష్కారం చూపలేదని శుక్రవారం మీడియాకు తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వరుసాగు చేసే రైతులు పట్ల నిర్లక్ష్యం వహించకుండా,ముంపుకు గురైన వరిచేలను మరలా సాగులోకి తీసుకొచ్చేందుకు పరిష్కారం మార్గం చూపుతూ,పూడ్చివేసిన పంటబోధులను తవ్వించాలని కోరారు.అధికారులు రెండు రోజుల్లో ముంపునీరు దిగెందుకు పరిష్కారం చెప్పకపోతే మరల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆందోళన చేస్తున్న ఉప్పూడి రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ వెంకటపతి రాజు, ఎం మల్లేశ్వరరావు, పి నాగబాబు, ఎం శ్రీనివాసరావు, పరమట సత్యనారాయణ, మాగాపూ రామకృష్ణ, పోలిశెట్టి అమ్మిరాజు, ఎంవివి సత్యవేణి, అన్నంనీడి సుబ్బలక్ష్మి,దామిశెట్టి మహాలక్ష్మి, నల్లా చందర్రావు, పి సత్యవతి, ఎన్ రామకృష్ణ, బి గోపాలకృష్ణ, ఉంగరాల వీర వేణి తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటు అంటే ప్రాణాలు పోవాల్సిందేనా..?

## ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాణాలు కాపాడలేవా..?



**బేతంచెర్ల :జూలై 3,(ప్రజా జ్యోతి)**వర్షాకాలం వచ్చిందంటే గ్రామీణ ప్రాంత ప్రజల్లో పాముల భయం మొదలవుతోంది. పంట పొలాలు, పశువుల మేత ప్రాంతాల్లో పనిచేసే రైతులు, రైతు కూలీలు, మహిళలు, గొర్రెల కాపరులు అనుకోకుండా పాముకాటుకు గురవుతున్నారు. అయితే పాముకాటు అంటే తప్పనిసరిగా మరణమేనా? సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి చేరినా ప్రతి ఒక్కరినీ ఎందుకు కాపాడలేకపోతున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

**పాముకాటు అంటే మరణమేనా..?**

వైద్య నిపుణుల ప్రకారం పాముకాటుకు గురైన ప్రతి వ్యక్తి మరణించాల్సిన అవసరం లేదు. సరైన సమయంలో యాంటీ స్నేక్ వెనం (ఏ ఎస్ వి )అత్యవసర చికిత్స, శ్వాస సహాయక పరికరాలు వంటి వైద్య సేవలు అందితే అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది.

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సపై ప్రజల ప్రశ్నలు**

గ్రామాల్లో పాముకాటు బాధితులు ముందుగా ప్రభుత్వ ఆసుపత్రులనే ఆశ్రయిస్తున్నారు. అయితే కొన్ని ఘటనల్లో ప్రాణాలు కోల్పోతుండటంతో, అవసరమైన చికిత్స, మందులు, వైద్య సదుపాయాలు, అత్యవసర స్పందన సమయానికి అందుతున్నాయా అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ అంశాలపై ప్రభుత్వం సమీక్ష చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**వర్షాకాలంలో ప్రత్యేక చర్యలు అవసరం**

వర్షాకాలంలో పాముకాటు ఘటనలు పెరిగే అవకాశం ఉండటంతో ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటీ స్నేక్ వెనం నిల్వలు, శిక్షణ పొందిన వైద్య సిబ్బంది, వెంటిలేటర్ సదుపాయం, అంబులెన్స్ సేవలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**బేతంచెర్ల మహిళ మృతి విషాదం**

పట్టణంలో సంజీవ్ నగర్ కాలనీకి చెందిన కురువ రామకృష్ణ భార్య కురువ మాధవి (40) గురువారం రాత్రి పశువులకు మేత వేయడానికి వెళ్లిన సమయంలో పాముకాటుకు గురైనట్లు సమాచారం. అనంతరం ఆమెను బేతంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు తెలిసింది. అయితే మార్గమధ్యంలో ఆమె మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.

**వాస్తవాలపై విచారణ జరపాలన్న డిమాండ్**

ఈ ఘటనలో చికిత్స విధానం, రోగిని తరలించిన సమయం, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రాణాలు కాపాడే వ్యవస్థ మరింత బలోపేతం కావాలి**

పాముకాటు బాధితులు సమయానికి చికిత్స పొందేలా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులు, వైద్య పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైతే ఉన్నత వైద్య కేంద్రాలకు అత్యంత వేగంగా తరలించే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల ఆకాంక్ష ఒక్కటే...**

పాముకాటుకు గురైన వారి కుటుంబాలు దుఃఖంలో మునిగిపోకుండా, విలువైన ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్య శాఖ మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పాముకాటు అంటే ప్రాణాలు పోవాల్సిందే,అనే పరిస్థితి మారి, ప్రతి బాధితుడికి సకాలంలో నాణ్యమైన వైద్యం అందే రోజులు రావాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

అన్నిదానల్లో అన్నదానం మిన్న
అధ్యక్షులులయన్ యస్ రామాంజనేయరెడ్డి
అన్నదాత సుఖీభవ.డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్



**రాయచోటి జూలై 03 ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో గాలివీడు (మం)ప్యారంపల్లి వాస్తవ్యులు ఆవుల హరీష్ రెడ్డి ఙ అశ్విని రెడ్డి దంపతుల 5 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రేమలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ యస్. రామాంజనేయరెడ్డి తెలిపారు. అనంతరం దాతలు ఆవుల హరీష్ రెడ్డిఙ అశ్విని రెడ్డి దంపతులు మాట్లాడుతూ ఈ రోజు మా 5 వ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకుని మా వంతుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్, కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,గడ్డం ప్రతాప్ రెడ్డి,ఆశ్రమం మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కడప ఉక్కు పరిశ్రమతో రాయలసీమ ప్రజల కల నిజం కాబోతోంది

: ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు జూలై 3:(ప్రజా జ్యోతి ):** రాయలసీమ అభివృద్ధికి మైలురాయిగా నిలిచే కడప జిల్లా జమ్మలమడుగు ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జేఎస్డబ్ల్యూ (జీూఔ) సంస్థతో కలిసి పునఃప్రారంభించడం హర్షణీయమని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మూడు సార్లు శంకుస్థాపనలు చేసినప్పటికీ, పరిశ్రమ నిర్మాణంలో అంగుళం కూడా పురోగతి సాధించలేదని విమర్శించారు. కడప ఉక్కు పేరుతో ప్రజలను మభ్యపెట్టి, వైఎస్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందేందుకు మాత్రమే ప్రయత్నించిందని ఆరోపించారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన కల్పిస్తోందని తెలిపారు. మైలవరం డ్యాం నుంచి 2 టీఎంసీల నీటి కేటాయింపు, రూ.40 కోట్లతో నాలుగు లైన్ల యాక్సెస్ రోడ్డు నిర్మాణం, ముద్దనూరు నుంచి రైల్వే లైన్ అనుసంధానం, 268 మెగావాట్ల సబ్‌స్టేషన్ ఏర్పాటు, రాష్ట్ర బడ్జెట్‌లో రూ.25 కోట్ల కేటాయింపు వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు.స్టీల్ ప్లాంట్ కోసం 1,100 ఎకరాలు, టౌన్‌షిప్ కోసం 200 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా, పర్యావరణహిత 'గ్రీన్ స్టీల్' ఉత్పత్తి లక్ష్యంగా జస్వ రెన్యువల్ ఎనర్జీ కోసం మరో 2,000 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు.సుమారు రూ.16,350 కోట్ల పెట్టుబడులతో రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టును 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపు రావడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి:డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా



**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** శుక్రవారం గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా సంబంధిత శాఖల అధికారులతో కలిసి తాడిపత్రి రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. తాడపత్రి రైల్వే స్టేషన్ అమృత్ స్టేషన్ పథకం క్రింద స్టేషన్‌లో కార్యాలయాల కోసం కేటాయించిన స్థలాలు, ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్న ప్రయాణికుల సౌకర్యాలను డీఆర్ఎం సమీక్షించారు. అలాగే స్టేషన్ భవనం ముఖద్వారం (స్టేషన్ ఎలివేషన్) నిర్మాణ పనులను పరిశీలించి, దాని సౌందర్యా న్ని మరింత మెరుగుపరిచేం దుకు అవసరమైన సూచన లు చేశారు. పునర్వికాస పనుల్లో నాణ్యతా ప్రమాణాల ను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు అత్యంత విలువైనది

- అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ ప్రజాజ్యోతి న్యూస్:** ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు హక్కు అత్యంత విలువైనదని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వర రావు అద్దాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్. ఐ.ఆర్) దరఖాస్తు ఫారాలను సేకరించి వాటిని డిజిటలైజేషన్ ప్రక్రియ కోసం సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్లకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ అర్హులైన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని అన్నారు. ఎస్. ఐ.ఆర్ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కొత్తగా ఓటు నమోదు వివరాల సేకరణ చిరునామా మార్పులు ,తొలగింపులు వంటి అంశాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్నారు. ఓటరు జాబితా పారదర్శకంగా ఖచ్చితంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రక్రియకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు తిరుపతి డాక్టర్ శ్రీను లీల, గీత , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రభుత్వం కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి







**కేంద్ర కార్మిక సంఘాల డిమాండ్**
**జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా**

**మదనపల్లి జూలై 03 ప్రజా జ్యోతి** జూన్ 8వ తేదీన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, క్షతగాత్రులకు 50 లక్షలు పరిహారం చెల్లించాలని ఏఐటీయూసీ,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిలు సాంబశివ, రామాంజనేయులు డిమాండ్ చేశారు.కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లో ప్రమాదం జరిగి మరణించిన కార్మికులకు మరియు గాయపడిన కార్మికులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించకుండా కాలయాపన చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పదిమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు, గాయపడిన కార్మికులు కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించక పోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్లను ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల హక్కు అని ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు. కావున నష్టపోయిన కార్మికులకు ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు , గాయపడిన కార్మికులకు 50 లక్షలు ఇవ్వాలని కేంద్ర కార్మిక సంఘాలన్నీ డిమాండ్ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించ కోకుండా కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. కావున తక్షణమే కార్మికులకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ డిమాండ్ చేశారు ప్రమాదంపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరపాలని బాధ్యులను కఠినంగా శిక్షించాలనిస్టాండర్డ్ ఆపరేటర్స్ ప్రొసీజర్స్ పాటించాలని, భవిష్యత్తో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు హరినాథ్ శర్మ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మస్తాన్, గజపతి, మురళి భాస్కర్, ఇంద్రాణి, జానకి, రాధా నరేష్,సిఐటియు నాయకులు రామకృష్ణ,కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు

# ఉభయ రాష్ట్రాల నాటికల పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్

**--కాకినాడలో ఎస్వి రంగారావు కళా స్రవంతి 12వ వార్షికోత్సవ వేడుకలు**
**--రెండు రోజుల పాటు వైవిధ్యమైన నాటికల ప్రదర్శనలు**



**కాకినాడ జిల్లా జూలై 3 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఎస్వి రంగారావు కళా స్రవంతి సామాజిక,సాంస్కృతిక సేవా సంస్థ 12వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 4, 5 తేదీల్లో కాకినాడ దంటు క్షేత్రంలో ఉభయ రాష్ట్రాల నాటికల పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల నాటికల పోటీలను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.నాలుగో తేదీ శనివారం సాయంత్రం 5.30 గంటలకు గుడివాడ వారి "ద్వారబంధాల చంద్రయ్యనాయుడు" నాటికతో పోటీలు ప్రారంభమవుతాయి.అనంతరం రాత్రి 7 గంటలకు హైదరాబాద్ వారి "రాత", 8 గంటలకు గుంటూరు వారి "5జీ కపుల్స్", 9 గంటలకు కాకినాడ వారి "ఎడారిలో వాన చినుకు" నాటికలు ప్రదర్శించబడతాయి.ఐదో తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు గుంటూరు వారి "సమయం" నాటిక, రాత్రి 7 గంటలకు తిరుమాలి వారి "ప్రియమైన శత్రువు" నాటిక, రాత్రి 9 గంటలకు ఎస్.వి. రంగారావు కళా స్రవంతి వారి "ఆడే! అసలు మొగుడు" నాటిక ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ వార్షికోత్సవం సందర్భంగా నెల్లూరుకు చెందిన మల్లిశెట్టి మోహనకు "కలియుగ కౌసల్య కన్నాంబ అవార్డు"ను ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు వేపకాయల రామకృష్ణ,అధ్యక్షులు పి జె చంటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి వెంకన్నబాబు,ఉపాధ్యక్షులు ముసిరెడ్డి రాంబాబు,కార్యదర్శి దొడ్ల సూరిబాబు,జాయింట్ సెక్రటరీ నక్కా ఏసుబాబు,ట్రెజరర్ పిడుగు రవి, అవార్డు ప్రదాతలు తుమ్మలపల్లి గోవిందరాజులు,రెడ్నం రాజా, నాటక నిర్వహణ కమిటీ చైర్మన్ గొల్లపల్లి సత్యనారాయణ,పరిషత్ డైరెక్టర్ వెలుగుల సూర్యనారాయణ,కార్యదర్శి వెంపటి రవికుమార్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం లూథరన్ హై స్కూల్‌లో సైబర్ నేరాలు-రోడ్డు భద్రతపై అవగాహన

**--విద్యార్థులకు మోసాలు,డ్రగ్స్,ట్రాఫిక్ నియమాలపై వివరించిన సీఐ వైఆర్‌కే శ్రీనివాస్**




**కాకినాడ జిల్లా జూలై 3 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలోని లూథరన్ హై స్కూల్‌లో విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు.పెద్దాపురం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత,సైబర్ నేరాలు,మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విస్తృతంగా వివరించారు.హెల్మెట్ ధరించటం,మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.ఇళ్లలో విలువైన వస్తువులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని,ఒంటరి మహిళలపై చైన్ స్నాచింగ్ ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసాలపై ప్రత్యేకంగా హెచ్చరిస్తూ పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్లు, అనధికార లింకులు, ఏపీకే ఫైళ్లను నమ్మవద్దని స్పష్టం చేశారు. బ్యాంక్ వివరాలు, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. "డిజిటల్ అరెస్ట్" అనే చట్టం లేదని అవగాహన కల్పించారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించి గ్రామాల్లో పెడలర్ల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.పోలీస్ శక్తి యాప్ వినియోగంపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లూథరన్ హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ సర్వే వల్ల.... లబోదిబో మంటున్న ఓటర్లు......

**వార్డు, గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసుకొని ఓటర్లు లిస్టు ద్వారా పరిశీలన చేయడంలో పూర్తిగా అధికారులు విఫలం: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి**

**గుంతకల్లు జూలై 3 (ప్రజా జ్యోతి):** ఎస్ ఐ ఆర్ సర్వేలో వార్డు, గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసుకొని ఓటర్లు లిస్టు ద్వారా పరిశీలన చేయడంలో పూర్తిగా అధికారులు పూర్తిగా విఫలమవడంతో ఓటర్లు లబోదిబో అంటున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కు 2002 సంవత్సర ఓటర్ల లిస్టును ఎందుకు జతపర చాలో ఓటర్లకు అర్థం కావడం లేదు, 2019 ఆధారంగా ఓటర్ను సర్వే చేస్తే తగిన ఫలితాలు అందుతాయి. ఆ విధంగా కాకుండా 2002 సంవత్సర సర్వేను తీసుకుం టే చదువు లేని నిరక్షరాసులు మరి తెలియని వారు కూడా ఈ ఓటర్ లిస్టు ఉండదు. ఓటర్ లింకు కు పాన్ కార్డు, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్ ఇలాంటివి ఓటర్ ని అడిగితే ఇవ్వగలరు, ప్రతి ఓటుకు ఆధార్ కార్డు లింక్ చేస్తే ఆ వ్యక్తికి భారతదేశ వ్యాప్తంగా ఎన్ని ఓట్లు ఉన్నాయో కూడా తెలిసిపో తుంది. మరి పై తెలిపిన వన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసినవే, వాటికి ఈరోజు విలువలు చెల్లాయి. గుంతకల్లు నియోజకవర్గంలో 2,52,372 ఓట్లు ఉన్నాయి 27, 418 ఓట్లు నాట్ మ్యాచిం గ్ అని, మరో ప్రక్క కళ్యాణ దుర్గం నియోజకవర్గం లో 2,19 , 591 వేల ఓటు ఉంటే 81 వేల చిల్లర నాట్ మ్యాచిం గ్ అని రావడం జరిగింది. ఓటును సరి చేసుకోవడానికి కాళ్లలో చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చాయి. సర్ ఆధారంగా పోతే ముస్లిం, ఎస్సీ, ఎస్టీ, ప్రతిపక్ష పార్టీ క్యాడర్లో ఓట్లు గల్లంతు చేయడానికి ఏర్పాటు చేశార ని ఓటర్లు భావిస్తున్నారు. గుంతకల్లు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాని కూడలిలో ఓటర్ నిబంధనలు పూర్తి వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీగా ఎన్నికల అధికారిని కోరుతున్నాం. డోర్ టు డోర్ కొందరు బి ఎల్ ఓ లు వెళ్లి ఓటర్ను పూర్తి వివరాలు సేకరి స్తే ఓటరుకు న్యాయం జరుగుతుందని సిపిఐ పార్టీగా మేము భావిస్తున్నాం. వాటిని ఎన్నికల అధికారులకు తెలియజేసే పద్ధతిగా ఉండాలి. కొందరు బిఎల్ఓ లు విధులు సక్రమంగా నిర్వహించడం లేదనేది ఓటర్లు అనుమానిస్తున్నారని తెలిపారు.




## డెంగ్యూను తరిమికొట్టాలి

- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
--ప్రత్తిపాడులో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే
-- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
--వైద్యాధికారులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచన




**కాకినాడ జిల్లా జూలై 3 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల (జూలై 1 నుంచి 31 వరకు) సందర్భంగా శుక్రవారం ప్రత్తిపాడులోని ఎంపిడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్య,ఆరోగ్య శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.నియోజకవర్గంలో ఎవరూ డెంగ్యూ బారిన పడకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రజల్లో డెంగ్యూపై విస్తృతంగా అవగాహన కల్పించడంతో పాటు,వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత నిర్ధారణ పరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స అందించాలని వైద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జె సీతారామారావు,రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్‌బాబు,డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రశాంతి,ప్రత్తిపాడు సీహెచ్‌సీ వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,మాజీ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు,మాజీ నీటి సంఘం అధ్యక్షుడు చెలంకూరి భాను,రాచపల్లి, మాజీ ఎంపీటీసీ చిలకమర్తి వీరభద్రం,పెద్దిపాలెం,శాంతి ఆశ్రమం వైద్యాధికారులు డాక్టర్ గీతా సుధ,డాక్టర్ యశస్వి,డాక్టర్ రాంకుమార్, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉండి వైసీపీ ఎస్ఐఆర్ సమావేశంలో పాల్గొన్న ముదునూరి మురళీ కృష్ణంరాజు

-బూత్ స్థాయి బలోపేతంపై దిశానిర్దేశం



**పశ్చిమగోదావరి జిల్లా జూలై 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్ఎల ముఖ్య సమావేశం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు.నియోజకవర్గ ఇంచార్జ్ పి వి ఎల్ నరసింహారాజు ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశానికి నరసాపురం పార్లమెంటు పరిశీలకులు,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ బూత్ స్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్,జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు డివిడి ప్రసాద్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు రాధకృష్ణ, జిల్లా ఎస్ఆర్ఐ కార్యక్రమ పరిశీలకులు కామన నాగేశ్వరావు, పడాల కిషోర్ రెడ్డి, ఉండి మండల అధ్యక్షులు ఆంజనేయరాజు, ఆకివీడు మున్సిపల్ చైర్మన్ జామి హైమవతి, సీతారామయ్య, మండల అధ్యక్షులు, బిఎల్ఎ లు, జడ్పిటిసిలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు తదితరులు భారీగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సంస్థాగత బలోపేతం,ఎస్ఆర్ఐ అమలు,భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు

## ఘనంగా ఆత్మీయ సమావేశం




**ఆమదాలవలస::: ప్రజా జ్యోతి** స్థానిక నియోజకవర్గ వైసిపి కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం యువజన యువత విభాగం నాయకుల కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో వైసిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆముదాలవలస నియోజకవర్గాన్ని గెలిచి సీఎం జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఉండాలి పార్టీ బలంగా ఉండాలని గ్రామస్థాయిలో కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో దుర్గా పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను తిప్పి కొట్టాలని సూచించారు. 2029లో తప్పక వైయస్ జగన్ మోహన్ రెడ్డిను గెలిపించాలని రవికుమార్ అన్నారు. ఆముదలవలస నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా 2029లో జగన్మోహన్ రెడ్డిని గెలిపించి ఆముదలవలస నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా చింతాడ రవికుమార్ ను ప్రజలు ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల యువజన విభాగాలు అధ్యక్షులు దన్నాన అజయ్, తమ్మినేని శ్రీరామ్ మూర్తి, గురుగుపల్లి శ్రీనివాసరావు, బెండి.గోవిందరావు, సువ్వరి ఆనంద , మంతెన రామారావు, హితేంద్ర రాజు, చేపేన. విష్ణు మూర్తి,ఎన్ని ధనుంజయరావు,తదితరులు కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## పాఠశాల బస్సు డ్రైవర్ కోటి కు అభినందన వెల్లువ

**నరసరావుపేట :** పాఠశాల బస్సు డ్రైవర్ కోటి సమయస్ఫూర్తితో పెను ప్రమాదం తప్పింది. బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగిన సమయంలో డ్రైవర్ కోటి అసాధారణ సమయస్ఫూర్తిని ప్రదర్శించి, విద్యార్థులందరినీ వెంటనే సురక్షితంగా బస్సు నుంచి బయటకు తరలించారు. అనంతరం ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు మరియు నీటిని ఉపయోగించి మంటలను అదుపులోకి తీసుకువచ్చి ప్రశంసనీయమైన సేవలు అందించారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్, ఎం వి ఐ కరుణాకర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఆయనతో పాటు రవాణా శాఖకు చెందిన ఇతర సిబ్బంది కూడా సంఘటన స్థలంలో పాల్గొని అవసరమైన చర్యలు చేపట్టారు.డ్రైవర్ కోటి చూపిన చాకచక్యం, ధైర్య సాహసాలతో విద్యార్థులు క్షేమంగా బయటపడటంతో అందరూ ఆయనను అభినందించారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం వచ్చేవరకు పోరాటం







**న్యాయవ్యవస్థ బలోపేతానికే రక్షణ చట్టం**

**ముసాయిదా బిల్లును తక్షణ విడుదల చేయాలని డిమాండ్**

**ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని న్యాయవాదుల ధర్నా**

**రాయచోటి 3 జూలై ప్రజా జ్యోతి** న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చేవరకు పోరాటం జరుగుతూనే ఉంటుందని భారత న్యాయవాదుల సంఘం(ఐ ఏ ఎల్) కడప–అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ అన్నారు. రాయచోటి ఐఏఎల్ కమిటీ అధ్యక్షుడు యు.ధనుంజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఖాదర్బాషా నేతృత్వంలో భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మధ్యాహ్నం రాయచోటి కోర్టు గేటు ఎదుట ధర్నా జరిగింది. ధర్నాను ఉద్దేశించి కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఐ ఏ ఎల్ చేసిన ఉద్యమ ఫలితంగా రాజస్థాన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటికే న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలులోనికి వచ్చిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తక్షణం ముసాయిదా బిల్లును తయారుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం అసెంబ్లీలోను, పెద్దల సభలోనూ ప్రభుత్వం ఆమోదం తెలిపిన అంతవరకు ఐఏఎల్ పోరాటం కొనసాగుతుందని ఈశ్వర్ అన్నారు. న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం వలన వృత్తిపరమైన సమస్యలు ఎన్నో ఎదురవుతున్నాయని రక్షణ చట్టం వాటికి పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. రాయచోటి ఐఏఎల్ ప్రధాన కార్యదర్శి మిఠాయిగిరి ఖాదర్ బాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ ప్రధానమైన మూల స్తంభం అని న్యాయవాదుల రక్షణ చట్టం చేయడం వలన న్యాయవ్యవస్థ బలోపేతం అవుతుందని తద్వారా ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగుతుందని ఆయన అన్నారు. ఐఏఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రక్షణ చట్టం చేయడం వలన ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉండదని ప్రభుత్వం ఇప్పటికైనా నిర్లక్ష్యం చేయకుండా చట్టాన్ని తీసుకురావాల్సిన తక్షణ అవసరం ఉందని ఆయన అన్నారు. రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.రెడ్డి భాషా మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో భాగమైన న్యాయవాదులకు రక్షణ ఉన్నప్పుడే కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ రాయచోటి కమిటీ ఉపాధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శులు కే నాగేశ్వర్, నిరంజన్, వరలక్ష్మి, కిరణ్ కుమార్ రాయచోటి బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఖుష్నుమా, స్పోర్ట్స్ సెక్రటరీ టీవీ రమణ, న్యాయవాదులు డి రామాంజనేయులు, ఎస్. హ్యూమయున్ భాష, డి.నాగ ముని, ఎం రవిశంకర్, రామచంద్ర, జగదీష్, ఇలియాస్, ఇర్షాద్, అజంతుల్లా, శివకుమార్ డి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు లేఖ రాస్తున్న..

# రాత పూర్వకంగా జావాబివ్వాలి

**హైదరాబాద్ :** నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను ఈ రోజు కి కూడా ..ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అన్నట్లు బీఆర్ఎస్ తీరు ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. తాము చేసిన అప్పులు మూడు లక్షల పదిహేడు వేల పదిహేను కోట్లు అని ఒక సారి, మూడు లక్షల 85,340 కోట్లు మాత్రమే అని మరో సారి కేటీఆర్ చెప్పాడు. 4 లక్షల 26 వేల 99 కోట్ల అప్పు అని ఒక సారి,4 లక్షల 17 వేల 496 మాత్రమే అని మరోసారి హరీష్ రావు చెప్పాడు. హరీష్ రావు, కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నారా. నా మాటకు కట్టుబడి ఉన్నా.. రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నా. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు లేఖ రాస్తున్న.. రాత పూర్వకంగా సమాధానం ఇవ్వాలి. వాట్సాప్ ,మెయిల్ , స్పీడ్ పోస్ట్ ద్వారా ఈ లేఖ ను సీల్డ్ కవర్ లో పంపుతా. నేను చెప్పినదానికి కట్టుబడి ఉన్నా.. మంత్రి పదవి, ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తానని అన్నారు. మీరు చెప్పింది అబద్దం అయితే వాళ్లు ఏం చేస్తారో చెప్పాలి.. రాత పూర్వకంగా చెప్పాలి. ఏదో మాట్లాడి అసలు దానికి జవాబు చెప్పకుండా తప్పుదారి పట్టిస్తున్నారు. అప్పులు మూడు రకాలుగా ఉంటాయి. బీఆర్ఎస్ హయాంలో అప్పులు, బకాయిలు కలిపి 8,21,651 కోట్ల అప్పులు చేశారు. కార్పొరేషన్లు తెచ్చిన అప్పులతో మాకు సంబంధం లేదు, మేం తేలేదని చెపుతున్నారు.మీరు అప్పులు తేకపోతే ప్రభుత్వ ఖజానా నుంచి ఎందుకు చెల్లించారు. కాళేశ్వరం, పాలమూరు కోసం అప్పులు తెస్తే వాటిని రైతులతో కట్టిస్తారా? మిషన్ భగీరథ పేరుతో తెచ్చిన అప్పులు ఎవరు కడతారు..? మంచి నీళ్లు తాగుతున్న ప్రజలతో కట్టిస్తారా..? కేసీఆర్ అసెంబ్లీ కి రావడం లేదు.. కనీసం మీడియా ను పిలిచి కేసీఆర్ మాట్లాడాలి. 5 గంటలకు నేను ప్రెస్ క్లబ్ కు వస్తా.. అక్కడైనా చర్చకు సిద్ధం. రుజువు చేయపోతే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తారా.. పార్టీని కేసీఆర్ రద్దు



చేస్తారా.. సమాధానం తీసుకుని రావాలి. నేను రాజీనామాకు సిద్ధయని అన్నారు. మిస్టర్ హరీష్ రావు, కేటీఆర్.. ఆనాడు పాలమూరు పౌరుషం , చీము ,నెత్తురు ఉండబట్టే మంత్రి పదవికి రాజీనామా చేశా. కుడి భుజం, ఎడమ భుజం అని చెప్పుకున్న మహబూబ్ నగర్ లో ఒక్క సీటు తేలేకపోయారు. నేను రాజీనామా చేశాకే జిల్లాలో 6 సీట్లు బీఆర్ఎస్ కు వచ్చాయి. నా రాజీనామా ప్రభావం రాష్ట్రమంతా ఉంది. నేను మాటకు కట్టుబడి ఉండే వ్యక్తిని. సిగ్గుతప్పిన మాటలు మాట్లాడుకుంటు నాకు పౌరుషం లేదని అంటున్నారు. హరీష్ రావు వస్తానని అన్నాడు కాబట్టే అమరవీరుల స్థూపం వద్దకు వస్తానని చెప్పాను. తెలంగాణ భవన్ కు రాలేదన్న వంక చూపించి విమర్శిస్తున్నారు. నేను అబద్దాలు చెప్పను.. నా ఆత్మగౌరవాన్ని ప్రశ్నించలేరు. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి నేను గతంలో రాజీనామా చేశాను. ఉద్యోగానికి వెళ్లకుండా ఊరు వెళ్లి వ్యవసాయం చేసుకున్నాను. మీ లాగా అడ్డగోలుగా సంపాదించలేదు. అడ్డగోలు మాటలు మాట్లాడి ఆరోపణలు చేస్తే కబర్దార్. పాలమూరు పౌరుషమా, కల్వకుంట్ల పౌరుషమా, తన్నీరు పౌరుషమో చెప్పాలి. నేను తోకముడిచేవాన్నీ కాదు. నాకు పదవులు ముఖ్యం కాదు.. ఆత్మగౌరవం ముఖ్యం. నా సవాల్ కు కట్టుబడి ఉన్నా. మీ పౌరుషం, రోషం, పరమితి ఏమిటో దమ్ము ధైర్యం ఉంటే చెప్పాలి. కూట్లో రాయి తీయలేనోడు,ఏట్లో రాయి తీస్తా అన్నట్లుగా కేటీఆర్, హరీష్ రావు తీరు ఉంది.. ఎన్నికల ముందు అవుటర్ రింగ్ రో?డ్డు ను అమ్మి రైతు బంధు కింద 5,800 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు.

# మహిళా సంక్షేమం, సాధికారతకు కేంద్రం పెద్దపీట

**బండి సంజయ్**

**మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం**

**–డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ :** మహిళా సంక్షేమం, ఆర్థికాభివృద్ధి సాధికారతకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని మహిళా ప్రాంగణంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కేంద్రం పాటుపడుతోం దని, ఉజ్వల పథకంలో భాగంగా 11 కోట్ల గ్యాస్ కనెక్షన్లు మహిళలకు ఇచ్చామని చెప్పారు. త్వరలో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు తీసుకు వస్తామన్నారు. స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా మహిళలకు విడుతల వారీగా ఆటోలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు. గూడ్స్ ఆటోలు మన కరీంనగర్ లో మాత్రమే నడుస్తున్నాయని, వీటికి మరింత డిమాండ్ పెరిగే అవకాశాలున్నాయన్నారు. అన్నిరంగాల్లో మహిళలను ప్రోత్సహించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మంచి చేయాలని చూస్తుందని, అయితే గత పాలకులు మాత్రం ఇందుకు భిన్నంగా పని చేశారని, గత పాలకులకు మహిళలను ప్రోత్సహించాలన్న సోయి లేకుండా పోయిందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేల మంది విద్యార్థులకు సైకిళ్లు కొని ఇవ్వడమే కాకుండా పదో తరగతి చదివిన విద్యార్థులకు పరీక్ష ఫీజులు కట్టిన విషయాన్ని బండి సంజయ్ కుమార్ గుర్తు చేశారు.

మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం : డాక్టర్ కవ్వంపల్లిఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరిపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించేలా మహిళలను తీర్చిదద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని చెప్పారు. మహిళా సంఘాలకు రూ.10లక్షల రుణంతో పాటు ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. మహిళల్లో కష్టపడే తత్వం మెండుగా ఉండటం వల్ల ప్రభుత్వ పథకాలతో వారు సత్ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు,కార్యక్రమాలన్నీ మహిళా ప్రాంగణం ద్వారా ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.మహిళలను బలోపేతం చేసేలా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందిస్తున్న సహాయం, చేస్తున్న కృషి ఎంతో గొప్పదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.7

## ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం, తారకరామ నగరలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ లో భాగంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాశ్ రెడ్డి తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటింటికీ నిర్వహిస్తున్న సర్వే, ఓటర్ల వివరాల ధృవీకరణ, దరఖాస్తుల స్వీకరణ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ –2026 లో భాగంగా 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్ల జాబితా కి ప్రస్తుత ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను నాణ్యమైన ఓటర్ల జాబితా తయారు చేయడమే లక్ష్యం అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, అర్హత లేని పేర్ల తొలగింపు, మార్పులు, చేర్పులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మాత్రమే చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో సర్వే పూర్తి చేసి ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు బి ఎల్ ఎ లు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా పర్యటన విజయవంతం...

**ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు కి రేణిగుంటలో ఘన వీడ్కోలు?**

**రేణిగుంట :** తిరుపతి జిల్లాలో మూడు రోజుల పాటు సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన అత్యంత విజయవంతంగా ముగిసింది. జిల్లాలో పలు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, ప్రజల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన ముఖ్యమంత్రి ఈరోజు తిరుగుప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఆయనకు గౌరవపూర్వకంగా సాదర వీడ్కోలు పలికారు.?మన కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రగతి కోసం, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు ఆయన పడుతున్న తపన ప్రశంసనీయం. ఈ క్రమంలోనే, నిరంతరం ప్రజా సేవలో గడుపుతున్న ముఖ్యమంత్రి కి ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.?చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో మన శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నాము. ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి మేము నిరంతరం కట్టుబడి ఉంటాం.?ఈ వీడ్కోలు కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి కి ఘన వీడ్కోలు పలికారు. చంద్రబాబు పర్యటన విజయవంతం కావడం పట్ల జిల్లా అంతటా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## ఏపీని ఉక్కు రాష్ట్రంగా మారుస్తున్నాం

## సీఎం చంద్రబాబు నాయుడు

**చిత్తూరు :** రెండు దశాబ్దాల రాయలసీమ ప్రజల కల ఈరోజు నెరవేరిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సీమ ఖనిజ సంపద... సీమ అభివృద్ధికే వినియోగించాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని సున్నపురాళ్లపల్లిలో 'జేఎస్డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్' పనులు ప్రారంభించి నిజం చేశాం. దీనికి అనుబంధంగా 'నియో ఎనర్జీ సోలార్ క్యాప్టివ్ పవర్ ప్రాజెక్టు'కు, అలాగే విజయనగరం జిల్లాలోని 'జేఎస్డబ్ల్యూ పారిశ్రామిక పార్కు'కు కూడా శంకుస్థాపన చేసుకున్నాం. గత ప్రభుత్వంలో కేవలం శంకుస్థాపనలతో సరిపెట్టి ప్రజలను మభ్యపెడితే... మేం పనులు మొదలుపెట్టి రాయలసీమ స్టీల్ ప్లాంటుకు వాస్తవరూపం ఇస్తున్నాం. 2028 నాటికి ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంట్ నిర్మాణం పనులు ఈరోజు నుంచి జరుగుతాయి. స్టీల్ ప్లాంట్ రాకతో కడపజిల్లా వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా, వేలాది మంది యువతకు ఉద్యోగాలు దక్కుతాయి. అటు విశాఖ స్టీల్ ప్లాంట్, ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్... ఇటు జేఎస్డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్తో ఆంధ్రప్రదేశ్ను ఉక్కు రాష్ట్రంగా మారుస్తున్నాని అన్నారు.

## అప్పులపై సమాధానం చెప్పాల్సింది

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే

**ఉపముఖ్య మంత్రి భట్టి**

**హైదరాబాద్ :** కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల్లోనే గత ప్రభుత్వం చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి రూ.2,08,681 కోట్లు చెల్లించాం. అదే సమయంలో ఉద్యోగుల జీతాలు, రైతు భరోసా, సంక్షేమ పథకాలు నిరంతరంగా అమలు చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను స్థిరపరిచాం. అధిక వడ్డీ అప్పులను డెట్ రీస్ట్రక్చరింగ్ ద్వారా పునర్వ్యవస్థీకరించి, 2031–32 వరకు చెల్లించాల్సిన రూ.34,058 కోట్ల భారాన్ని రూ.11,915 కోట్లకు తగ్గించాం. దీంతో రాష్ట్ర ఖజానాకు రూ.22,142 కోట్ల ఆదా కలిగిందని అన్నారు. ప్రజల డబ్బును కాపాడుతూ, బాధ్యతాయుత ఆర్థిక నిర్వహణతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నాం. పదేళ్ల పాలనలో రాష్ట్రంపై చేసిన అప్పులపై సమాధానం చెప్పాల్సింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే అని అన్నారు. ఎఫ్ఆర్ బీఎం రుణాలు, ప్రభుత్వ హామీతో కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న రుణాలు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు, డిస్కంలు తదితర సంస్థలకు పెండింగ్లు కలిపి రాష్ట్రంపై రూ.8,21,651 కోట్ల భారం మోపింది వాస్తవం కాదా? ఈ లెక్కలన్నీ అధికారిక రికార్డుల్లో ఉన్నాయి. అసెంబ్లీలో వైట్ పేపర్ సమర్పించి ప్రజల ముందుంచాం. వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నాల కంటే ప్రజలకు నిజాలు చెప్పే బాధ్యత మాజీ ప్రభుత్వానిదే నని అయన అన్నారు.

## తప్పిపోయిన బాలుడిని గంటలోనే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన 2-టౌన్ పోలీసులు




**మహబూబ్ నగర్ :** మహబూబ్నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్, లో 9 వ తరగతి చదువుతున్న సాయి సుధీర్ (14), తండ్రి: అశోక్, నివాసం: అభంగపట్నం, కోయిల్కొండ మండలం, మహబూబ్నగర్, తేది 02–07–2026 ఉదయం స్కూల్ నుండి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. బాలుడి తల్లి మ్యాన్రే లావణ్య తన కుమారుడు కనిపించడం లేదని తేది 02–07–2026 రాత్రి 8:15 గంటలకు మహబూబ్నగర్ 2–టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తల్లిదండ్రుల ఫిర్యాదు అందుకున్న వెంటనే 2–టౌన్ పోలీసులు అప్రమత్తమై, పోలీసులు సేకరించిన సీసీ కెమెరా ఫుటేజ్ ను క్షుణ్ణంగా పరిశీలించి బాలుడి కదలికలను గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా బాలుడి ఆచూకీ తెలుసుకున్న పోలీసులు, 2–టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్ర సత్యం చౌరస్తా వద్ద బాలుడు కూర్చుని ఉండగా గుర్తించి, సురక్షితంగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. అనంతరం తల్లిదండ్రులను పిలిపించి బాలుడిని వారికి అప్పగించారు.

# బేబీ బంప్‌తో వర్కౌట్ చేస్తున్న సమంత



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న తాజా ఫోటో డంప్‌లో వర్కౌట్ చేస్తున్న వీడియో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా వీడియోలో ఆమె లుక్‌పై నెట్టింట విస్తృతంగా చర్చ జరుగుతోంది. తాజా వీడియోలో సమంత జిమ్‌లో అప్పర్ బాడీ వ్యాయామాలు చేస్తూ కనిపించింది. ఫిట్‌నెస్‌కు ఎప్పుడూ ప్రాధాన్యం ఇచ్చే సమంత, కఠినమైన వ్యాయామాలను ఎంతో నిబద్ధతతో పూర్తి చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ప్రతి సెట్ అనంతరం కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటూ మళ్లీ వ్యాయామం కొనసాగించింది. అయితే, ఈ వీడియో నేపథ్యంలో సోషల్ మీడియాలో సమంత వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక ఊహాగానాలు కూడా వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆమె గర్భవతిగా ఉన్నారనే ప్రచారం కొద్ది రోజులుగా జరుగుతూ రాగా, దీనిపై సామ్ క్లారిటీ ఇచ్చింది. ఇటీవల మా ఇంటి బంగారం సక్సెస్ మీట్‌లో తాను ప్రెగ్నెంట్ చెప్పుకొచ్చింది. అయితే ఫిట్‌నెస్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భధారణ సమయంలో వ్యాయామం చేయాలనుకునే వారు తప్పనిసరిగా వైద్యుల సూచనలు, పర్యవేక్షణలోనే తగిన వ్యాయామాలు చేయాలి. ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉండటంతో, ఒకరికి అనుకూలమైన వ్యాయామం మరొకరికి సరిపోవాల్సిన అవసరం లేదు. మరోవైపు, సమంత తన కెరీర్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతోంది. నటిగా మాత్రమే కాకుండా నిర్మాతగానూ కొత్త అడుగులు వేస్తూ విభిన్న కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంపై దృష్టి సారిస్తోంది. ప్రస్తుతం ఆమె పంచుకున్న ఫిట్‌నెస్ వీడియో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల ప్రశంసలు అందుకుంటోంది.

# 'బ్లాస్ట్' దర్శకుడితో సినిమా?



తమిళ యాక్షన్ థ్రిల్లర్ 'బ్లాస్ట్' చిత్రంతో తొలి ప్రయత్నంలోనే టాలెంటెడ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు సుభాష్ కె రాజ్. అర్జున్, అభిరామి, ప్రీతి ముకుందన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించింది. ప్రస్తుతం ఓటీటీలో సైతం ఆదరణ చూరగొంటున్నది. దర్శకుడు సుభాష్ కె రాజ్ ఎంచుకున్న కాన్సెప్ట్, మేకింగ్‌స్టైల్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. ఈ యువ దర్శకుడితో హీరో నాని ఓ సినిమా చేయబోతున్నారని వార్తలొస్తున్నాయి. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అధికారిక ప్రకటన రానుందని ఫిల్మ్‌నగర్ టాక్. ఇదిలావుండగా నాని తాజా చిత్రం 'ది ప్యారడైజ్' షూటింగ్ తుదిదశకు చేరుకుంది. ఆగస్ట్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత ఆయన సుజీత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే.



# సుకుమార్ - దేవిశ్రీ ప్రసాద్ కాంబోకి బ్రేక్.. రామ్ చరణ్ సినిమా నుండి డీఎస్పీ ఔట్?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, క్రేజీ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రూపుదిద్దుకోబోతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం చ=జ17 మ్యూజిక్ డైరెక్టర్ మార్పుకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక సంచలన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్ నుండి సుకుమార్ ఆస్థాన సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తప్పుకున్నట్లు ఫిలిం నగర్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'రంగస్థలం' తర్వాత రాబోతున్న సినిమా కావడంతో, దేవిశ్రీ ఈ ప్రాజెక్ట్‌లో లేరనే ప్రచారం మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ షాకింగ్ మార్పు వెనుక ఇటీవల విడుదలైన 'పుష్ప 2: ది రూల్' చిత్రం సమయంలో తలెత్తిన కొన్ని క్రియేటివ్ డిఫరెన్సెస్ ఉన్నట్లు తెలుస్తోంది. పుష్ప 2 బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (దీ+వీ) మరియు రీ-రికార్డింగ్ పనులలో అనుకున్న సమయానికి అవుట్‌పుట్ రాకపోవడం, ఆ కారణంగా ఇతర మ్యూజిక్ డైరెక్టర్ల సేవలను సుకుమార్ ఉపయోగించుకోవాల్సి రావడం వంటి పరిణామాల వల్లే దేవిశ్రీతో సుకుమార్ బంధానికి బ్రేక్ పడిందని ఇండస్ట్రీ టాక్. ఈ క్రమంలోనే దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో సరికొత్త సంగీతాన్ని అందించేందుకు బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ శాశ్వత్ సచ్‌దేవ్‌తో పాటు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్స్ హర్షవర్ధన్ రామేశ్వర్ లేదా సాయి అభ్యంకర్ ల పేర్లను సుకుమార్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2024 హోలీ సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటించినప్పుడు పోస్టర్‌పై దేవిశ్రీ ప్రసాద్ పేరే ఉన్నప్పటికీ, తాజా మార్పులపై మైత్రీ మూవీ మేకర్స్ లేదా సుకుమార్ టీమ్ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం సుకుమార్ స్క్రిప్ట్ వర్క్‌ను పక్కాగా సిద్ధం చేసే పనిలో ఉండగా, రామ్ చరణ్ తన ప్రస్తుత చిత్రం 'పెద్ది' పూర్తయిన తర్వాత దసరా సీజన్ ముగిశాక ఈ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే అవకాశం ఉంది, అప్పటివరకు ఈ మ్యూజిక్ డైరెక్టర్ సస్పెన్స్‌కు తెరపడకపోవచ్చు.

# మళ్లీ గ్యాప్ తీసుకుంటే మా ఇంటికొచ్చి కొట్టండి



అక్కినేని కుటుంబం నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఇప్పటివరకు ఆశించిన స్థాయి విజయం అందుకోలేకపోయినా, కొత్త ఉత్సాహంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం లెనిన్ జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అఖిల్ తన కెరీర్, మూడు సంవత్సరాల విరామం, భవిష్యత్ ప్రణాళికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు సంవత్సరాలుగా తన నుంచి సినిమా రాకపోవడంతో అభిమానులు నిరాశ చెందారని అఖిల్ అన్నారు. ఇంత పెద్ద గ్యాప్ వచ్చినందుకు ముందుగా అభిమానులందరికీ క్షమాపణలు చెబుతున్నాను. కానీ ఇకపై సినిమాల మధ్య ఇంత విరామం ఉండదు. వరుసగా సినిమాలు చేస్తాను. ఒకవేళ మళ్లీ ఇంత సమయం తీసుకుంటే మా ఇంటికొచ్చి నన్ను కొట్టండి. ఆ బాధ్యతను నేనే తీసుకుంటున్నాను అంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. 'లెనిన్' విడుదలైన వెంటనే ఇప్పటికే విన్న పలు కథల్లో మంచి ప్రాజెక్టులను ఎంపిక చేసి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయనున్నట్లు వెల్లడించారు. గత చిత్రం ఏజెంట్ తర్వాత ఎందుకు కనిపించలేదన్న ప్రశ్నకు కూడా అఖిల్ సమాధానం ఇచ్చారు. సినిమా విడుదలైన మూడు నెలల తర్వాత ప్రమాదవశాత్తూ బాత్రూమ్‌లో జారి గాజు ముక్కలపై పడటంతో ఎడమ చేతికి తీవ్ర గాయమైందని తెలిపారు. ఆ ప్రమాదం కారణంగా రెండు శస్త్రచికిత్సలు చేయాల్సి వచ్చిందని, మొత్తం 48 కుట్లు పడ్డాయని చెప్పారు. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి దాదాపు 16 నెలలు పట్టిందని, అనంతరం సరైన కథ కోసం కూడా కొంత సమయం కేటాయించాల్సి వచ్చిందని వివరించారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన 'లెనిన్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో కూడా అఖిల్ భావోద్వేగంగా మాట్లాడారు. ఈసారి నేను ఎక్కువగా మాట్లాడను. నా సినిమానే మాట్లాడుతుంది. గత కొద్ది రోజులుగా విశ్రాంతి లేకుండా పని చేస్తున్నా, అభిమానుల ప్రేమ, ఉత్సాహం నాకు కొత్త శక్తిని ఇచ్చాయి. ఈసారి నన్ను నమ్మండి అని ఆయన అన్నారు. దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న 'లెనిన్'లో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రంతో అఖిల్ తన కెరీర్‌లో బలమైన విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,